సంపుటం 18 సంచిక 107 రిజిష్టరు నెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 20—7—1960 బుధవారము

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

6 పేజీలు 7 నయా పైసలు

101173

నేడో రేపో అరెస్టయిన కొందరి విడుదల

హైదరాబాదు, జులై 19: అత్యవసర సర్వీసుల ఆర్డినెన్స్ నాల్గో సెక్షన్‌ను ఉల్లంఘించినందున యిటీవల కేంద్ర నిబ్బంది సమ్మె సందర్భముగా అరెస్టయిన వారందరిని విడుదల చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. మరో రెండు రోజుల్లో వీరందరూ విడుదల కాగలరట. మిగిలిన వారి విషయము ఇంకా నిర్ణయము గైకొనబడలేదు. జులై 18న సికింద్రాబాదులోని నేషనల్ రైల్వే మజ్దూర్ ఉద్యోగుల యూనియన్ కార్యాలయాన్ని పోలీసులు సీలుచేసినప్పటి తాళపుచేతులు నేడు ఉపాధ్యక్షుడు శ్రీ వంగేమాతరం రామచంద్రరావుకు అందజేయబడ్డాయి

అసెంబ్లీలో టంగుటూరి చిత్రం: రాష్ట్రపతి ఆవిష్కరణ

హైదరాబాద్, జులై 19: ప్రముఖాంధ్ర చిత్రకారుడు శ్రీ చేమకూర సత్యనారాయణ వ్రాసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జీవప్రమాణ చిత్రము నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు అందజేయబడింది. దాన్ని రాష్ట్ర శాసనసభలో ఏర్పరుస్తారు. రాష్ట్రపతి డా॥ ప్రసాద్ హైదరాబాదులో మకాం చేసేరోజుల్లో ఒక రోజున ఆ చిత్రాన్ని రాష్ట్రపతి ఆవిష్కరిస్తారు.

ఈ యేడాది నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం 12 కోట్ల ఖర్చు

రాష్ట్రం సొంతంగా ఇవ్వదలచిన కోటి రూపాయలు కాక మరో రెండు కోట్లు కేంద్రాన్ని అడగాలని నిర్ణయం

ఐదేళ్లలో 31 కోట్ల వ్యయం

పని ప్రగతిని నిలపాలంటే మంజూరైన 9 కోట్లు చాలవని కంట్రోల్ బోర్డు అభిప్రాయం

హైదరాబాదు, జులై 19

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రగతి వేగాన్ని నిలుపాలంటే యీయేడాది కేటాయించిన 9 కోట్లు చాలవనీ రాష్ట్రం సొంతంగా ఇవ్వదలిచిన కోటి రూపాయలుకాక మరో 2 కోట్లు కేంద్రాన్ని అడగాలనీ నిన్న యిక్కడ ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశమైన నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది.

డాంనిర్మాణంలోను, కాలువల తవ్వకంలోను యిప్పటివరకు సాగిన పని సమీక్షించబడింది.

గతజూన్ వరకు నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణానికై 31 కోట్లు వెచ్చించబడింది- పనిప్రారంభమై దాదాపు 6 సంవత్సరాలు కావచ్చింది-

నిన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన జరిగిన కంట్రోల్ బోర్డు సమావేశానికి రాష్ట్రాధికారి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పి-డబ్ల్యు-డి-మంత్రి శ్రీ సత్యనారాయణరాజు, రాష్ట్రాధికారులు, కేంద్ర జలవిద్యుత్ కమిషన్ సభ్యుడు డా॥ కె.ఎల్. రావు, కేంద్ర ఇరిగేషన్ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ క్షేత్రపాల్ హాజరయ్యారు.

నదీగర్భంలో పునాదుల త్రవ్వకం దాదాపు పూర్తిఅయిందని పనిసమీక్షలో తేల్పబడింది. మేఆఖరుకు మొత్తం పూర్తికావలసిన 84790 యూనిట్ల పనిలో 33113 యూనిట్లపని ముగిసింది. డాం నిర్మాణంలో మొత్తం 16 06 లక్షల యూనిట్లలో 9.76 యూనిట్లపని, డాం కాంక్రీటు పని 90 వేల యూనిట్లకు 84వేల యూనిట్ల పనిపూర్తయ్యాయి.

అసలు మొదటి కార్యక్రమంలో ఉన్న భవనాల నిర్మాణాలన్నీ పూర్తి అయ్యాయి. ఇకపోతే, స్పెషల్ కలెక్టరు ఆఫీసు. మ్యూజియం, నాగార్జున కొండపై విశ్రాంతి మందిరాల భవనాల నిర్మాణం సాగుతున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఎడమ వైపున 14 గ్రామాలుకుడి వైపున 4 గ్రామాలు మునుగుతాయి కాబట్టి ఆ గ్రామాలవారి పునరావాసానికి ఇరుప్రక్కల రెండు కేంద్రాలు నిర్ణయింపబడ్డాయి ఈ నిమిత్తము రెండు వైపులా మొత్తము 5000 ఎకరాల రిజర్వు అడవులు కేటాయింపు నుండి తొలగించ బడ్డాయి

పునరావాసంకల్పింపబడవలసిఉన్న కుటుంబాలవారికి ఐదేసి ఎకరాల భూమి నివాసానికై 10 సెంట్ల స్థలం ఇవ్వబడుతుంది. అప్పుడే గ్రామాల స్థలాలు స్థిరపరుపబడి రోడ్లు వేశారు. ఆ కుటుంబాలు యీ కేంద్రాలకు తరలడము ప్రారంభమైంది కూడా.

భారతసేవకసమాజానికి అప్పగించబడిన ఎడమ కాలువపని - 25 లక్షల విలువగలది. ఎంతవరకు సాగినదీకూడ నిన్న కంట్రోలుబోర్డు సమీక్షించింది

డాంనిర్మాణంలోను, కాలువల తవ్వకంలోను యిప్పటివరకు సాగిన పని సమీక్షించబడింది.

ఈ ఆర్డినెన్సును పంజాబ్ క్రిమినల్ లా (సవరణ) ఆర్డినెన్స్ అన్నారు. ఇది తక్షణమే అమల్లోకి వచ్చింది.

ఇందులో మూడేళ్ళవరకు శిక్ష,జరిమానా లేదా రెండూ విధించడానికి అవకాశాలున్నాయి.

పంజాబులో మొత్తం 7 వేలమంది అకాలీలు పంజాబీ సుబా ఉద్యమం సందర్భంగా అరెస్టయ్యారు. వీరిలో 4 వేల మంది సత్యాగ్రహంచేసి అరెస్టయ్యారు.



ఆంధ్ర యువతీ మండలి హాలులో 18వ తేదిన ప్రణాళికా సప్తాహం ముగింపుత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతవహించారు.

ప్రణాళికా ప్రగతికి పట్టుగొమ్మలు పంచాయతీ సమితులు

ప్రజలమీద నిజమైన అధికారం, ప్రభావం సమితుల అధ్యక్షులకే ఉన్నాయని ప్రణాళికా మంత్రి ఉద్బోధ

హైదరాబాద్, జులై 19

"మేమంతా సెక్రెటేరియట్ నుండి సర్క్యులర్స్ పంపితే పొలాల్లో పంటలు పండుతాయి అనే ఆశ మాకూ లేదు. మీకూ లేదు. అధికోత్పత్తికి ఎన్నో సూచనలు చేయడం జరుగుతున్నది. వాటిని ఎంతవరకు పాటిస్తున్నాం, పాటిస్తే అవిఎంతవరకు ప్రజలకు ఉపయోగకరములుగా నున్నవి, వాటిని ఎంతవరకు ప్రజలు పాటించుతున్నారు? యీమొదలైన విషయములు చెప్పగలిగిందీ వారిచేత ఆచరణలో పెట్టించగలిగిందీ మీరుతప్ప మరొకరుకారు" అని రాష్ట్రప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేటిసాయంత్రం పంచాయతీ సమితి అధ్యక్షుల ప్రాంతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

ఈరోజు పంచాయతీసమితి పరిపాలనలో రాష్ట్రప్రభుత్వము చేసేటటువంటి కార్యక్రమములో ఎన్నిశాఖలున్నాయో అన్నిశాఖలు, లా అండ్ ఆర్డర్ వంటివి తప్పితే మిగతా మన ప్రణాళిక అభివృద్ధికార్యక్రమాలకు సంబంధించినటువంటి యావత్ కార్యక్రమాన్నికూడా మీకు అప్పగించడం జరిగింది. మనముపనిచేయడం ముందుకు పోతున్నాం. యిదివరకటికి, యిప్పటికి ఏమైనా మార్పుఉన్నదా, ఉంటే, అది ఏవిధమైనమార్పు యీమొదలగు విషయములు యీరోజున మీరు స్పష్టంగా చెప్పవలసి వుంటుంది అని మంత్రి అన్నారు.

హైదరాబాదు, నల్గొండ, మెదక్, నిజామాబాదుజిల్లాలలోనీ పంచాయతీ సమితి అధ్యక్షుల ప్రాంతీయ సమావేశం నేడు జూబ్లీహాలులో జరిగింది. రెండువందలమంది పంచాయతీ సమితి అధ్యక్షులూ, ముఖ్యకార్యదర్శి, ప్రణాళికాశాఖ కార్యదర్శి, వివిధ శాఖల అధిపతులూ, బ్లాకు డెవలప్‌మెంట్ ఉద్యోగులూ ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమితులు, పరిషత్తుల అమలు వ్యవహారాలలో యిబ్బందులు ఉంటే తొలగించుకొనుటకు ఆలోచించే అభిప్రాయంతో యీ సమావేశం జరుపబడింది. ఇట్లాగే మొన్నటి దినం విజయవాడలో, కృష్ణా, గుంటూరు జిల్లాలకు సంబంధించిన అధ్యక్షుల సమావేశంలో శ్రీ రంగారెడ్డి ప్రసంగించారు. ఎల్లుండి వరంగల్‌లో, తర్వాత తిరుపతిలో, ఆ తరువాత విశాఖపట్టణంలో కర్నూలులో మొత్తం రాష్ట్రంలోఉండేపంచాయతీ సమితుల అధ్యక్షులను, బి. డి. ఓ. లను, జిల్లాలలో ఉండే అధికారులను కలుసుకొని యీ కార్యక్రమాలు గత 7, 8 మాసాలలో ఎట్లా జరుగుతున్నదీ ఒకసారి సమీక్ష చేసుకోడం జరుగుతుంది

సమితులు పరిషత్తులకార్యక్రమాన్ని సరిగా అర్థము చేసుకోడానికి ఒక శిక్షణకార్యక్రమాన్ని రాష్ట్రంమొత్తంమీద ప్రారంభించారు. సమితిలోఉండే విలేజ్‌లెవెల్ వర్కరు మొదలు డెవలప్‌మెంటు కమిషనరు వరకు ఈ కార్యక్రమానికి ఒక ప్రాధాన్యము ఉన్నదిఅనే సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించుకొన్నప్పుడు మనము పోయే మార్గం మనముందు స్పష్టంగా కనిపిస్తుంది అప్పుడు ఎటువంటిఅంకుకొంకూ లేకుండా మనం ముందుకు పోవచ్చును అని నేటి సమావేశంలో ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్తులకుఅదనముగా కొంత కార్యక్రమం ఇవ్వడం ఎట్లాఉన్నా పంచాయతీ సమితులకు అప్పగించని బాధ్యతాలేదు, యివ్వక పోయిన అధికారమూ లేదు. రాష్ట్రప్రభుత్వం కూడ ధనరూపేణా సహాయము చేయకపోలేదు. అదిసరిపోలేదు అనేమాట ఎప్పుడూ ఉంటుంది. అది వేరే విషయం. ఏమయినప్పటికీ సాధ్యమయినంతవరకు అన్ని అధికారాలు అన్ని బాధ్యతలు, దానికి కావలసిన ధనం యివ్వడం జరిగింది. దానిని సద్వినియోగంచేసి గ్రామాలలో ప్రజలకు కావలసిన యావత్తు కార్యక్రమాలు అమలులోపెట్టి ఈ ఉద్యమం జయప్రదంచేయాలనేది సమితులమీద హెచ్చు ఆధారపడి ఉన్నది. కనుక ఈ కార్యక్రమ నిర్వహణలో ఈ ఎనిమిదినెలల అనుభవాన్ని పురస్కరించుకొని ఈ రోజు మీ అభిప్రాయాలను స్పష్టంగా చెప్పవచ్చు. "మాకు ఫలానా విషయములో ఈ ఇబ్బంది కలుగుతున్నది. లేదా శాసనము క్రింద చేసినటువంటి రూల్సువలన ఇది అమలు కాకుండా ఉన్నది లేదా అమలులో పెట్టడానికి ఇబ్బంది వస్తున్నది" అని మీకు ఏసందేహములు ఉన్నా వాటినిమీరు, మీరే కాదు, ఇక్కడ ఉన్నటువంటి యావన్మంది ఉద్యోగస్తులు కూడా మరొకసారి ఈ అవకాశాన్ని పురస్కరించుకొని నివృత్తి చేసుకోవచ్చు అని శ్రీ రంగారెడ్డి నేటి సమావేశానికి హాజరయిన ఉద్యోగుల నుద్దేశించి చెప్పారు. కాని కేవలం రోడ్లు, స్కూలు బిల్డింగులు, ఇవిమాత్రమేచూచుకొని మనం తృప్తిపడరాదు. ఇవి మన కార్యక్రమములో ఒక భాగము మాత్రమే. ఇంకా మనము చేయవలసినటువంటి ప్రయత్నం. కార్యక్రమం మరింత హెచ్చుగా ఉన్నది అని ఆయన ఉద్బోధించారు.

చిన్నపరిశ్రమల అభివృద్ధిద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారము, ఆహారోత్పత్తిని పెంపొందించడము జరగాలంటే గ్రామాల్లో ఉద్యోగులు హెచ్చుశ్రమతీసుకొంటేనే సాధ్యమవుతుంది,అదిఏ ఉత్తరువుద్వారా అయ్యేటటువంటిపనికాదు అని శ్రీ రంగారెడ్డి పేర్కొంటూ రాజ్యాంగాన్ని రూపొందించుకున్నప్పుడుస్వాతంత్ర్యం వచ్చిన తరువాత పదియేండ్ల కాలంలో దేశములో అవిద్య అనేది లేకుండా చేసుకోవాలని ప్రతి ఒక్కరూ పాఠశాలలకు వెళ్ళే వసతులు కల్పించాలని లక్ష్యముగా పెట్టుకున్నాంకాని, పదిసంవత్సరములయిన తరువాత తిరిగి చూచుకుంటే ఇంకా ఎంతో వెనుకనే వున్నామనీ గ్రామాలలోని పిల్లలు పాఠశాలకు పోయేటట్లు చూడవలసిన బాధ్యత మనపైన ఉన్నదని సర్ పంచ్ మున్నగువారు గుర్తించి అట్టి ఏర్పాట్లు చేస్తేనే సాగుతుందనీ కాని కేవలం ఉత్తరువులవల్ల వేలాది గ్రామాలలోని కార్యక్రమం సరిచేయించాలంటే సాధ్యమయ్యేది కాదనీ ప్రస్తావించారు "ఇప్పుడు అదనముగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అన్ని జిల్లా పరిషత్తులద్వారా, చేయించడానికి నిర్ణయము అయిపోయింది. చిన్న నీటి పారుదలకు సంబంధించికూడ రెండు, మూడు రోజులలో ఉత్తరువులు రావడంకూడ జర్గుతుంది. ఇకనుంచి నీటివసతులు మరమ్మతు మున్నగు యావత్తువిషయాలు కూడ మీకే అప్పగించడానికి నిర్ణయం చేయడము జరిగింది ఈ విధముగా అన్ని విషయాలలోను పంచాయితీ సమితులకు బాధ్యతలు, అధికారాలు ఇస్తున్నాము. ఈనాడు పంచాయతీ సమితికి రాష్ట్రప్రభుత్వములో ఎవరికీ లేని బాధ్యతలు, అధికారాలు అప్పగించామని నామట్టుకు నేను అనుకొంటున్నాను. యీకార్యక్రమాన్నిచేస్తే తప్పితే లాభం లేదనే అభిప్రాయంతో ప్రభుత్వము ముందుకు పోతున్నది.

(చివరి పేజీ చూడుడు)

పంచాయత్ సమితి అధ్యక్షుల ప్రాంతీయ సమావేశం నగరములో జరిగినప్పుడు ప్రసంగిస్తున్న ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి.

ఊరియలఊరిచేహస్తమే ప్రపంచం ఏలుతుంది

మహిళా సంక్షేమ ప్రాధాన్యాన్ని వివరిస్తూ మహిళా శిశు దినోత్సవ ప్రసంగాలు

హైదరాబాద్, జులై19

ప్రణాళికా ప్రచారసప్తాహసందర్భంలో మహిళా శిశుదినసోత్సవం ఆంధ్రయువతీమండలిలో జూలై 16వ తేదీని స్త్రీజనాభ్యుదయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడింది. ఉదయపుకార్యక్రమానికిసాంఘికసంక్షేమ మంత్రిణి మాసుమాబేగం అధ్యక్షతవహించారు. స్త్రీజనాభ్యుదయశాఖ డైరెక్టర్ కుమారి వి. శకుంతల మంత్రిణికి స్వాగతంచెప్పి వారిని పుష్పమాలాలంకృతను చేశారు. స్త్రీజనాభ్యుదయశాఖ కార్యకలాపాలను వివరించేపటాలతో ఒకప్రదర్శనంఏర్పాటు చేశారు. ఆశాఖలోశిక్షణపొందుతున్న మహిళలచే తయారుచేయబడిన వస్తువులుకూడా ప్రదర్శింపబడ్డాయి మంత్రిణి ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

కుమారిశకుంతలతమఉపన్యాసంలో స్త్రీజనాభ్యుదయశాఖ పుట్టుపూర్వోత్తరాలనూ, కార్యక్రమాలనూ వివరించారు. ఈశాఖ ప్రణాళికాపథకాలకోసం రూ. 14 41లక్షలు కేటాయింపబడ్డాయి. ఈశాఖ సాధారణకార్యకలాపాలు స్త్రీల సామాన్యసంక్షేమానికి ఉద్దేశింపబడ్డాయి. కుటుంబసంక్షేమమూ, సంఘసేవా ముఖ్యమైన లక్ష్యాలు, సర్విస్ హోమ్స్ (సేవాసదనాలు) దుర్దశా నివారణకోసమూ, పునరావాసకల్పనకోసమూ స్థాపింపబడ్డాయి.

ఈసదనాలలో చేరినవారికి మూడు సంవత్సరాలపాటు వనితా సంరక్షణ కలుగజేసి, వారికి సాధారణవిద్య, వృత్తి విద్య నేర్పించి ఒకరిమీద ఆధారపడకుండా తమ బ్రతుకు తాము బ్రతికే ఏర్పాట్లు చేస్తారు. తక్కువ ఆదాయపు వర్గాలకు చెందిన చదువుకున్న స్త్రీల నిరుద్యోగ సమస్యనునివారించడానికి వృత్తివిద్యా శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ఇవికాక స్టేట్ హోమ్సు, డిస్ట్రిక్టు షెల్టర్స్ స్థాపింపబడ్డాయి. నైతిక ఉపద్రవము నుండి రక్షింపబడినవారికీ, అనాథశరణాలయాలు. కారాగారాల నుంచి విడుదల అయిన వారికి ఆశ్రయము కల్పించడానికి ఈసంస్థలు ఏర్పడ్డాయి వీటిలో చేరినవారికి తగిన శిక్షణ ఇచ్చి వారి పునరావాసానికి తగిన సదుపాయాలు చేస్తున్నారు. సాంఘికాభ్యాసాలను తీర్చిదిద్దడానికి ఈశాఖసిబ్బంది పాటుపడుతున్నారు. మహిళల నవజీవనానికి నవసమాజ నిర్మాణానికి ఈశాఖ కృషిచేస్తున్నది.

శ్రీమతి సుమిత్రాదేవి (ఎం.ఎల్.ఏ.) మహిళా సంక్షేమమూ, హరిజన సంక్షేమమూ-వాటి ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు. ఈరెండు వర్గాలూ చాలా వెనకబడి ఉండడము చేత గాంధీజీ వారి అభ్యుదయము కోసము ప్రయత్నం చేశారు. నెహ్రూ వంటి నాయకులు ఇప్పుడు కృషిచేస్తున్నారు. విద్యా, గృహవసతి, ఆర్థికాభివృద్ధి విషయాలలో శ్రద్ధ చూపుతున్నారు.

శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాస్ వర్గిస్తూ మొదటి ప్రణాళికలో సాంఘిక సంక్షేమంపట్ల ఎక్కువఆసక్తి చూపబడలేదనీ, రెండవ ప్రణాళికలో ఆ లోపం తీర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ. మూడవ ప్రణాళికలో ఇతోధికంగా ప్రగతి సాధింపబడగలదనీ అన్నారు. "ఊయల ఊచే హస్తమే ప్రపంచాన్ని ఏలుతుంది" అనే ఆంగ్లసామెతనుబట్టి మహిళా సంక్షేమం యొక్క ప్రాముఖ్యం బోధపడుతుంది. సాంఘిక నైతిక కార్యక్రమాన్నిగురించి మాట్లాడుతూ, అపమార్గం పట్టిన స్త్రీలను రంజింపచేసి, వారికి పునరావాస సౌకర్యాలు కల్పించే పని చాలాకష్టసాధ్యమయినదనిఅన్నారు. సానుభూతితో వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తే వారికి పశ్చాత్తాపం కలుగుతుందనీ పశ్చాత్తాపంవల్ల జీవనం బాగుపడుతుందనీ ఉద్బోధించారు.

శ్రీమతి టి ధగే ఉపన్యసిస్తూ జనాభాలో నూటికి 40 వంతులు బాలలుగాఉన్నారని, వారిని చక్కగా పోషిస్తే దేశంబాగుపడుతుందన్నారు. వివిధ శిశుసంక్షేమ సంస్థల కార్యక్రమాలు వివరించి అవి బాలల శారీరక మానసిక సాంస్కృతిక అభ్యుదయానికి ఎలా పాటుపడుతున్నదీ విశదీకరించారు.

శ్రీమతి జుబేదా యాజ్దానీ పంచవర్ష ప్రణాళికద్వారా వేయబడిన పథకాల విలువనుగుర్తిస్తూ అర్థించిన ఫలితాలు కలుగకపోవడానికి కారణం ప్రభుత్వంలో దుబారా ప్రజలలో ఆసక్తిలేకపోవడమూ అనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. క్రమశిక్షణలోపాన్ని నివారించడానికీ, ప్రణాళికా విజయానికి దోహదం చేయడానికీ విద్యావిధానంలో మార్పు అవసరమన్నారు.

(చివరి పేజీ చూడుడు)

లుముంబా కమ్యూనిస్టుటఁ!

కటాంగా ప్రధాని ఆరోపణ

ఎలిజబెత్‌విలీ, జులై 19

లియోపాల్డు విలీలోగల కాంగో రిపబ్లిక్ ప్రతినిధులసభనుండి కటాంగా రాష్ట్ర ప్రతినిధులు ఉపసంహరింపబడినారనీ కొందరప్పుడే కటాంగా రాష్ట్రం చేరుకొన్నారనీ కటాంగా ప్రధాని మోశేపా. బే నిన్న యిక్కడ ప్రకటించాడు.

పాంబే లుముంబాను కమ్యూనిస్టుగా అతని ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు ప్రభుత్వంగా చిత్రిస్తూ మాట్లాడాడు

కమ్యూనిస్టు పార్టీని కమ్యూనిస్టు తత్వం ఉన్న పార్టీల్ని నిషేధించాలిందిగా తాను కటాంగా అసెంబ్లీని కోరుతున్నానన్నాడు.

కటాంగా కొత్త పోస్టు బిళ్ళల్ని ముద్రించుకుంటుందట.

సాంస్కృతిక సంస్థలకు భవనపు గ్రాంట్లు మంజూరీ

కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ పథకం: ప్రస్తుత బడ్జెట్‌లో రు.5లక్షల కేటాయింపు

న్యూఢిల్లీ, జులై 19

సాంస్కృతిక సంస్థలకు భవనపు గ్రాంట్లు మంజూరుచేసే పథకము ఒకటి కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ తయారు చేసింది.

ఇందు నిమిత్తము వర్తమాన సంవత్సరము బడ్జెటులో 5 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి

నృత్య, నాటక, సంగీత, తదితర లలిత కళలు, సాహిత్యము మున్నగు వాటికి సంబంధించిన సంస్థలకు యీ పథకము వర్తిస్తుంది. అయితే యూనివర్సిటీల ఆధ్వర్యాన నడిచే సాంస్కృతిక సంస్థలకు యీపథకం వర్తించదు.

కనీసము మూడేళ్ళుగా పనిచేస్తూ రిజిష్టరై ఉన్న ఏ సాంస్కృతిక సంస్థ కయినా యీభవనపు గ్రాంటు మంజూరు అవుతుంది.

అంతర్విశ్వ విద్యాలయ యువజన సమావేశం

1960లో ఉత్సవం జరపాలనే ప్రతిపాదన విరమణ

న్యూఢిల్లీ, జులై 19

ఇక్కడ అక్టోబరు మాసాంతంలో జరపదలచిన 7వ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవం జరగదు.

క్రిందటి జూన్‌లో ఖడకెస్లాలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ల సమావేశం చేసిన సిఫార్సుల దృష్ట్యా విద్యా మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం చేసింది. వైస్ ఛాన్సెలర్లు ఈ విషయాన్ని చర్చించి, ఇటువంటిఉత్సవాలు ఇప్పటివలె పెద్దఎత్తున జరపరాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఐతే అంతర్ విశ్వవిద్యాలయయువజనోత్సవాలవల్ల విద్యార్థులకు సాంస్కృతిక కార్యకలాపాలపట్ల రేకెత్తిన ఆసక్తిని పెంపొందించే నిమిత్తం విశ్వవిద్యాలయాలు అంతః కళాశాలా యువజనోత్సవాలుమాత్రం జరుపుతూ ఉంటాయి.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జులై 19

ప్రారంభం	31.	12
ముగింపు	31.	17

పంజాబులో ఆర్డినెన్సు

చండీగఢ్, జులై 19

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేరస్తుల్ని ప్రోత్సహించినా, ఆర్థిక సహాయం చేసినా, వారికిశిక్షణ చేకూర్చినా తీవ్రంగా శిక్షించడానికి అనుపుగా నేడు పంజాబ్ గవర్నర్ ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు.

పవిత్ర ప్రదేశాలను రాజకీయాందోళన కారులు దుర్వినియోగ పరచకుండా జాగ్రత్తవహించేందుకు యీ ఆర్డినెన్స్ ఉద్దేశించబడినట్లు పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడు విలేఖరులకు తెలియజేశారు.

సమ్మెదార్లపట్ల ప్రతీకారభావం ప్రభుత్వానికి ఉండదు: శ్రీ పంత్

న్యూఢిల్లీ, జులై 19

సమ్మెచేసిన ఉద్యోగుల పట్ల ప్రతీకార భావంతో ప్రభుత్వం వ్యవహరించదనీ ఎవరిపట్లా శత్రుభావం చూపదలచడం లేదనీ క్రమతన్యాయములనే ప్రభుత్వం కోరుతున్నదనీ ఇక్కడ నేడు కేంద్రహోం మంత్రి పంత్ వెల్లడించారు.

సమ్మెకాలపు అత్యవసర స్థితినిఎదుర్కొనేందుకు అన్ని జీవనరంగాల్లోని వారూ ముందజవేసి 1947లో చూపిన ఉత్సాహం చూపారనీ జాతికి క్లిష్టదశ సంభవిస్తే మాత్రం దేశమంతా ఒకటై నిలుస్తుందని యీ సంఘటన ద్వారా విదేశాలు గుణపాఠం నేర్చుకోవాలనీ పంత్ అన్నారు.

ఢిల్లీ పౌరసంఘం ఏర్పాటు చేసిన ఒక సభలో నేడు శ్రీ పంత్ మాట్లాడుతూ ప్రభుత్వం తమ ఉద్యోగులకు చేయగలంతమేలు చేస్తుందని వీరికొక స్థాయి జీవితము మిగిలిన ప్రజలకొక స్థాయి జీవితం కల్పించ డానికి పూనుకోదన్నారు ఆకొన్నవారు, నిర్వాసులు, నిరుద్యోగులూ ఎందరో ఉన్నందున ప్రభుత్వం, జాతి కూడా ముందువారికై శ్రమించాలని ఆయన కోరారు.

బెల్జియం ఉపసంహరణ

లియోపాల్డువిలీ, జూలై 19

కాంగోనుండి బెల్జియం సేనల ఉపసంహరణకు నేడు బెల్జియం అంగీకరించింది ఈఉపసంహరణ రేపు(బుధవారం) ప్రారంభమై శనివారం (29వతేదీ)తోముగుస్తుందనితెలుస్తున్నది. యీనోప్రధానకార్యదర్శి హామర్షెల్డు శనివారంనాడు లియోపాల్డువిలీకి రానున్నారు.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవింద రామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హాంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 811 పేజీలు (పోస్టేజివేరే) } రూ. 2-00

మేనేజరు
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

అనాథ అన్నదాన సమాజం

స్థాపనకు ఖమ్మంలో కృషి

ఖమ్మం, జులై 19

ఖమ్మం పట్టణంలో రెండు సంవత్సరాల క్రితం స్థాపించి నిర్వహింపబడిన "జగత్కల్యాణ మహోత్సవాల" జ్ఞాపకార్థం. పురప్రముఖులచే "అనాథ అన్నదాన సమాజం" పేరిట మరియు అనాథ శరణాలయం కూడా ఒకటి ఏర్పాటుచేసి ప్రతినిత్యం దీనసాదలకు భోజన వసతి సౌకర్యాలు యథోచిత ముగాకల్పించుటకు సంకల్పించబడింది.

ప్రతిరోజూ ఐదుమానికల బియ్యానికి తక్కువ గాకుండా సంవత్సరం పొడుగునా అవిచ్ఛిన్నంగా ఈ సమాజము అన్నదానం జరిపించడానికి పూనుకుంటున్నది. ఇటీవల మే నెలింగు కమిటీ ఈ విషయమై జిల్లాలోని సమస్త ప్రజానీకానికీ, ఉదారులైన వారికి శక్తివంచనలేకుండా సహకరించవలెనని విజ్ఞప్తి చేసింది. ఈ అన్నదాన సమాజం, శరణాలయ నిర్వహణకు ప్రభుత్వ సహకారం కూడా మే నెలింగు కమిటీ కోరుచు ఈ పుణ్య యత్నం ఫలవంతం కావడానికి అందరి సహకారాన్ని అభ్యర్థించింది.

.....

అస్సాం రాష్ట్రంలో శాంతి భద్రతలు

కుదుటపడుతున్న స్థితి

షిల్లాంగ్, జులై 19

గడచిన రెండురోజులనుండి అస్సాంలో శాంతి భద్రతల పరిస్థితి అదుపులోనికి వచ్చినది. దుండగులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ఇటీవల భాషాసమస్యపై చెలరేగిన అల్లరులవల్ల నష్టపడిన వారికి తగుసహాయ సహకారాలు ఇవ్వబడుతున్నవి. గోలాఘాట్‌లో ఈ నెల 16వ తేదీన మూడు గృహదహనాలు జరిగినట్లుగా తెలుస్తున్నది. అక్కడ కర్ఫ్యూ అమలులో ఉన్నది.

సరోజినిదేవి స్మారక గ్రంథాలయము

సికింద్రాబాదు, జులై 19

సరోజినిదేవి స్మారక గ్రంథాలయ సర్వసభ్య సమావేశము 17 జూలై ఆదివారము 1960న ఆదయ్య మెమోరియల్ హైస్కూల్ ఆవరణలో శ్రీయుత పొద్దుటూరి బాలకృష్ణ అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి గ్రంథాలయ అభివృద్ధి జమాయ వ్యయముల గురించి సభ్యులందరికి తెలిపినారు.

తదుపరి నూతన సంవత్సరమునకు ఈ క్రింది వారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి: అధ్యక్షులు : గుత్తికొండ సత్యయ్య, ఉపాధ్యక్షులు : పుట్ట జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి : మల్లకు విశ్వనాథం, సహాయ కార్యదర్శులు : అమ్మద పండరి, బిరుకూరు బాలప్ప, కోశాధిపతి : దూస విఠల్ రావు. ఇంకా 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు సలహాసంఘమునకు ఈక్రింది వారు ఎన్నుకోబడిరి: పొద్దుటూరి బాలకృష్ణ, అనంతుల రంగపాండు, అన్నె నారాయణస్వామి బి ఏ ఎల్.ఎల్.బి, గాడెపల్లి పర్వతాలు, మండలి శంకరయ్య.



(Nima)

రెండు సంయుక్త వారం
కమల్ అమ్రోహీస్
దిల్ అప్నా
బార్
ప్రీత్ పరాయి
రాయల్
హైదరాబాద్
నేడు 3 ఆటలు. 3-15, 6-15, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.
(Trupix)

కార్యక్రమ సం॥ ఆషాఢ బ॥ ద్వాదశి
సా. 4-54 రోహిణి ఉ. 6-37
వ 12—55 మొ: 2-43 వరకు
(శాలివాహన శకము: 29-4-1882)
1960 జూలై 20 బుధవారము

"దయం బ్రజ రక్షిం చుటను నెనయె తన ములు నధ్వర ములు నరవర దానన్ జయమును లక్ష్మియును కీర్తియు సుగతియుం గలుగు వసుమతీ నాథ వరకున్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 జూలై 20

బుధవారము

అస్సాం పరిస్థితులు

అస్సాం రాష్ట్రములో యీ మధ్య సంభవించిన విషాదకర సంఘటనలనుగూర్చి యీ నెల 18వ తేదీనాడు జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గము చర్చించగలదని తెలియుచున్నది. అస్సాం పరిస్థితులను స్వయముగా పరిశీలించుట కొరకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రభృతులు అక్కడికి వెళ్ళి వచ్చినారు. కార్యనిర్వాహకవర్గ సమావేశానికి కొంచెము ముందుగనో లేక తరువాతనో హోంమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ గారు కూడ అక్కడికి వెళ్ళదలచినారు. కేంద్ర ప్రభుత్వము యీ విషయమై తీసికొనుచున్న శ్రద్ధకు యీపర్యటనలు నిదర్శనములై యున్నవి.

అస్సాంలో పరిస్థితి కొంత అదుపులోనికి వచ్చినట్లు వార్తలు తెలుపుచున్నవి. ప్రస్తుతము తత్క్షణమే పరిష్కరించవలసిన సమస్య కాందిశీకుల సమస్య. ఈ విధముగా కాందిశీకుల సమస్య ఉత్పన్నమగుట అత్యంత సంతాపకరమైన విషయము. అస్సాంలో జరిగిన దౌర్జన్యాలలో విద్యార్థులు, యువకులు ముఖ్య పాత్ర వహించినట్లు తెలియుచున్నది. భావి తరముల పౌరులైన యువకుల హృదయాలలో యీవిధమైన విష బీజములు చల్లబడి, అవి యంకురించుట అత్యంత సంతాపకరమైన సంగతి. ఈ అల్లరుల సందర్భములో రాష్ట్రమును విడిచి వెళ్ళిన కాందిశీకులను తిరిగి రప్పించుటకును, వారికి పునరావాసము కల్పించుటకును ప్రయత్నాలు జరుగుచున్నట్లు తెలియుచున్నది. ఈ ప్రయత్నాల ఫలితముగా శాంతి భద్రతలు స్థాపితమై యథాపూర్వ పరిస్థితి నెలకొనగలదని విశ్వసించుచున్నాము. రాష్ట్రములో భద్రత కొరకు కావలసిన నాగరిక వాతావరణమును సృష్టించవలసినదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అస్సాం ప్రజలను కోరియున్నారు అస్సాం ప్రజలు ఉద్రేకమును తొలగించుకొని, దేశ శ్రేయస్సు దృష్ట్యా ఆలోచించి వ్యవహరించగలరని ఆశించుచున్నాము.

కేంద్ర న్యాయ మంత్రి శ్రీ పెస్ అస్సాం సంఘటనలపట్ల తమ దుఃఖమును, ఆవేదనను వెల్లడిచేసియున్నారు. ఈసంఘటనలు నిజముగా హృదయ విదారకమైనవని చెప్పక తప్పదు. సభ్య సమాజానికి యెంత మాత్రము యీ సంఘటనలు తగియుండలేదు శ్రీ సేన్ గారు తమ ప్రకటనలో "...అస్సాం సంఘటనలు దారుణ పరిణామాలకు దారితీయగల ప్రమాదము గోచరించుచున్నది. ఇవి బెంగాలుకేగాక దేశమంతటికిని పెద్ద సమస్య కాగలవు..... మన రాజ్యాంగములోని ప్రాతిపదిక సూత్రాలకు విరుద్ధముగా యీ అనైక్యతా చర్యలు కొనసాగినచో, దేశ వినాశానికి కారణభూతము కాగలవు. ఈ పరిస్థితులే వ్యాపించినచో దేశములో యెక్కడను అల్పసంఖ్యాకులు గౌరవముగా, భద్రముగా జీవించజాలరు. ఆ రాష్ట్రములో జరిగిన సంఘటనలకు అస్సాంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు బాధ్యత వహించవలసియుండును" అని తెలిపియున్నారు. ఈ మాటలలో తీవ్రత, ఉద్రేకము కనుపించుచున్నప్పటికిని యిందులో సత్యానికి విరుద్ధమైన మాటలేమియును లేవని చెప్పవచ్చును.

స్వభాషమీద అభిమానము ప్రశంసనీయమైనదే. కాని అది దురభిమానముగా పరిణమించరాదు; అందువలన పొరుగు భాషలమీద ద్వేషము చెలరేగరాదు. మన దేశములోని అన్ని రాష్ట్రాలయందును అల్పసంఖ్యాక భాషావర్గాలవారు నివసించుచున్నారు. అధిక సంఖ్యాక భాషావర్గాలు యీ అల్పసంఖ్యాకులపట్ల ఔదార్యముతో వ్యవహరించవలసియుండును. అల్పసంఖ్యాక భాషావర్గాలవారి న్యాయమైన హక్కులను కాపాడవలసిన బాధ్యత తమమీద కలదని అధిక సంఖ్యాక భాషావర్గాలవారు గ్రహించి అమలు గావించవలసియుండును. మన రాజ్యాంగములో యీ విషయమై స్పష్టముగా నిర్వచింపబడినది. ప్రజాస్వామికములో అధికసంఖ్యాకుల అభిప్రాయాల ప్రకారము పరిపాలన జరుగుచుండును. కాని ప్రజాస్వామికముయొక్క ఉద్దేశము యింతమాత్రమే కాజాలదు. నిజానికి ప్రజాస్వామికము యొక్క విజయము, సార్థకత అల్పసంఖ్యాకుల హక్కుల రక్షణ మీదనే ఆధారపడి యున్నదని చెప్పుటలో అవతయును సందేహము లేదు. అల్పసంఖ్యాకులకు శాంతిభద్రతలను ప్రసాదించి, వారి న్యాయమయిన హక్కులను కాపాడుట ప్రజాస్వామికముయొక్క ముఖ్య లక్షణము. ఈ సత్యమును దేశీయులందరును గమనించి; అందుకు అనుగుణముగా పౌరబాధ్యతలను నెరవేర్చవలసియుండును.

కాంగోకు ఘనా సైనికులు

అక్రా, జులై 19

కాంగో రిపబ్లిక్‌లో శాంతిస్థాపనకై 500 ఘనా సైనిక బృందం బయలు దేరినది. వచ్చే 12 గంటలలో మరో 200 మంది పంపబడగలరు. మొరాక్కో సైనికుల రెండవజట్టు 650 మంది సైనికులు కలది కాంగోకు బయలు దేరినది.

జపాన్ నూతన మంత్రి మండలి

టోకియో, జులై 19

జపాన్ ప్రధానిగా ఎన్నుకోబడిన హయాటో ఇకెడా తనమంత్రిమండలి సభ్యుల పేర్ల ప్రకటించాడు. వీరిలో విదేశాంగ మంత్రి పేరు తెంటారో అసా ఇతనుగాక పదిమంది సభ్యులున్నారు.

దేశశ్రేయస్సుదృష్ట్యా మీ ఓటు హక్కును వినియోగించుకోండి

జూబ్లీహిల్సు ఉపఎన్నిక సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 19

జూబ్లీ హిల్సు నియోజకవర్గ శాసన సభ్యుడు నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ బహదూర్ రాజీనామా కారణంగా జరుగనున్న ఉపఎన్నిక సందర్భంలో నిన్న ఇక్కడికి సమీపానగల ఘట్‌కేశ్వర్‌లో జరిగిన ఒక బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పార్టీ అభ్యర్థిని గెలిపించడమువల్ల ప్రజలు మంచి ప్రభుత్వాన్ని కలిగిన వారైయుంటారని అన్నారు.

హైదరాబాద్ పట్టణానికి 12 మైళ్ల దూరంలో ఘట్‌కేశ్వర్ కలదు శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ కాంగ్రెసు అభ్యర్థి విజయం అందరికీ ఆస్తి ప్రాణ రక్షణలు కలిగించగలదన్నారు. కాంగ్రెసు సాధించిన అనేక విజయాలను దాని చరిత్రను ప్రజలకు వివరించారు. కాంగ్రెసు హయాంలో పరిష్కరింపబడిన సమస్యలను తెలుపుతూ ముఖ్యముగా ప్రణాళికలను ఏర్పరచి దేశములో తిండి, గుడ్డ, గృహ వసతిని కల్పించుతున్నదన్నారు. దేశంలోని ఆహార సమస్య నెదుర్కొనుటయే మూడవ ప్రణాళికా లక్ష్యం అని కూడా వివరించారు శ్రీ సంజీవయ్య. భారతదేశంలో సామ్యవాద సిద్ధాంతాన్ని అమలు పరచి అన్ని సమస్యలను పరిష్కరించుకొనుటకు కాంగ్రెసు ప్రభుత్వం తలపెట్టిందన్నారు. కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి రోడామిస్త్రిని గెలిపించవలసినదిగా విజ్ఞప్తి జేశారు.

శ్రీమతి రోడామిస్త్రి చేసిన సేవలను కొనియాడుతూ శ్రీ సంజీవయ్య, ఆమె జంటనగరాలలో మహిళా, నిరుద్యోగ సమస్యలపట్ల శ్రద్ధవహించి పనిచేస్తున్నారనీ, అందుకుగాను ప్రభుత్వం 10 లక్షలను కేటాయించినదని తెలిపారు. శ్రీమతి మిస్త్రి సాంఘిక సేవలో సిద్ధహస్తురాలనీ, వెనుక భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఆరామ్‌ఘాట్‌కు వచ్చినప్పుడామె సేవలను మెచ్చుకొన్నారనీ తెలిపారు. తన ప్రసంగాన్ని పూర్తిచేస్తూ కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.

ఈ సభకు శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య, ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించారు. ఆదిలో శ్రీ సుదర్శనం అతిథులను సభకు పరిచయం చేశారు. తరువాత కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి రోడామిస్త్రి, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ గారలుకూడా ప్రసంగించారు.

శ్రీశృంగేరి శంకరాచార్యులవారి ఆగమనము

విజయవాడ, జులై 19

శ్రీశృంగేరి పీఠాధిపతులు రాజమండ్రి నుంచి ఈమధ్య యిచటికివచ్చేయగా, శ్రీమాకేసరి తంగిరాల వీరరాఘవయ్యగారు వారి ధర్మపత్నియు అరండల్ సత్రములో స్వస్తి వాచనముతో పూర్ణ కుంభ మొసంగి ధూళిపాదపూజ గావించిరి. వారి పక్షమున కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులు గారు శాస్త్ర సంస్కృతంలో రచించిన స్వాగతపత్రము సమర్పించిరి. శ్రీవారు శ్రీవీర రాఘవయ్యగారి సౌధములో విశ్రాంతి గైకొనిరి.

శ్రీవీరరాఘవయ్య దంపతులు వారికి పాదపూజ గావించి భిక్షావందనము చేసిరి. స్వామివారు శారదా సమేత చంద్రమౌళీశ్వరుల కర్చన గావించి వేలకొలదిగా వచ్చిన ప్రజలకు దర్శనమొసంగి తీర్థప్రసాదములను గ్రహించిరి.

షాహెబ్ సాహి మహాలులో మహాసభలో వేలకొలది జనమునకు శ్రీశంకరులు అమూల్యోపదేశ మొసంగిరి. విదాగం శాంతి అలవరచుటకు ఆదర్శంగా ఉండుటకు సన్యాసాశ్రమం యేర్పడినది. పెద్దల ఆచరణమే ఉపదేశంగాని ఉపన్యాసాలుకాదు. బ్రహ్మచర్య గృహస్థాశ్రమాలలో కూడా ఉత్తమ ధర్మాచరణం చేసేవారు తక్కిన వారికి ఆదర్శంగా ఉంటారు. కాన ఎవరికివారే స్వధర్మం అనుష్ఠించుమన్న యొడల ధర్మ ప్రచారం దానంతట అదే అవుతుంది. దానం, భూతదయ మొదలయిన సామాన్య ధర్మములు కూడా ఆచరణలో పెట్టుకోవడం కలిలో తరుణోపాయం. అత్యంతిక శాంతికి జ్ఞానమొక్కటే సాధనం అని చెప్పుచూ సవికేతోపాఖ్యానాన్ని వ్యాఖ్యానించారు.

శ్రీఅచకార్చన గావించి ప్రసాదమును అనుగ్రహించిరి. మాగంటిరామకృష్ణయ్యగారు సూర్యనారాయణ గార్ల యిండ్లలో పాదపూజ భిక్షాస్వీకారంచేసిరి. శ్రీవారు రెండురోజులలో శ్రీరామసాంగవేద పాఠశాలా చార్యులు శ్రీకుప్పా అజావధానులు చంగిరాల అంజనేయ సోమయాజులు శ్రీ వీరరాఘవయ్యగారి ఆగారవేదాధ్యయనపరులు అగు సుబ్రహ్మణ్యంగారు, మామగారు ఋగ్వేద పండితులు వెంపటి రామచయనులు గారు మొదలగు పండితులతో గోష్ఠి సలిపిరి. అగిరిపల్లి వగైరాచోట్లనుంచి వచ్చి మహా పండితులతో శాస్త్రప్రసంగము కావించిరి. మరలసావకాశంగా వచ్చి పండిత సత్కారాదులు చేస్తామని సెలవిచ్చిరి శ్రీవీరరాఘవయ్య గారి గృహమున వారికి పూర్ణఫల మంత్రాక్షతలను గ్రహించిరి. వారి గురుభక్తి తాత్పర్యములకు చాలా సంతోషించినామని ధర్మానికింకా సహాయపడేటట్లు ఆశీర్వదించిరి. వారి బంధు మిత్ర పరివారమున కందరకు ఫలమంత్రాక్షతలు దయచేసిరి. తెనాలి ప్రస్థానము గావించిరి.

శ్రీ వీరరాఘవయ్యగారు వారి పత్నియు కృష్ణాజిల్లేజ ఆకరివరకు శ్రీవారి ననుగమించిరి. శ్రీవారు తెనాలి ప్రస్థానముగావించిరి.

విజయవాడలో శ్రీ పి.ఎల్. నరసింహశాస్త్రిగారు భక్తి శ్రద్ధలతో స్వామివారి కేర్పాటులుచేసిరి.

స్టోర్‌లో ప్రేలుడు ప్రమాదం

ఆరుగురి మృతి

మెరిల్ (విస్కాన్సిన్), జులై 19

ఇక్కడ ఒక ప్రభుత్వ శాఖకు చెందిన స్టోరులో ప్రేలుడు ప్రమాదము సంభవించి కనీసం 6 గురు చనిపోయారు, చాలామంది గాయపడ్డారు.

స్టూడెంట్సు అసోస్యేషన్‌ల రద్దు

కరీంనగరం, జులై 19

కరీంనగరంలోని సుల్తానాబాదు, పెద్దపల్లి, మంథని, చొప్పదండి కరీంనగరం జిల్లా స్థానిక పాఠశాలలన్నీ తెలంగాణా విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీయం.వి నర్సింగారెడ్డిగారి ఆధ్వర్యమున సమావేశములజరిగి ఏకగ్రీవముగా అసోస్యేషనులు రద్దుచేసుకొనిరి.

22-7-60 (శుక్ర) మ॥3-30 నుండి విడుదల

అసమాన వినోద రస చిత్రము.

బోహర బ్రదర్స్:

* డాక్టర్ సైతాన్ *

దర్శకత్వం: శ్రీ రామ్

సంగీతం: ఎన్. దత్తా.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

ద్వితీయ ప్రణాళిక; విద్యారంగం

ఆంధ్రప్రదేశ్‌లో సాధింపబడిన కృషి

హైదరాబాద్, జులై 19

ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ ప్రణాళికాకాలంలో విద్యారంగంలో చాల అభివృద్ధి జరిగినది. 1957 జూనియర్ బేసిక్ స్కూళ్లను తెరచుటే కాక ద్వితీయ ప్రణాళిక 4 వ సంవత్సరాంతం వరకు 2864 ప్రాథమిక పాఠశాలలు, 369 మాధ్యమిక పాఠశాలలు, 258 ఉన్నత పాఠశాలలు తెరువబడినవి. సాంకేతిక విద్య కార్యక్రమం క్రింద ఒక ఇంజినీరింగ్ కళాశాల, 19 పాలీటెక్నిక్ సంస్థలు ఈ నాలుగేండ్లలో తెరువబడినవి. ద్వితీయ ప్రణాళికాంతం వరకు 1320 మంది ఇంజనీయర్లను 5110 మంది డిప్లమా దార్లను సిద్ధంచేయాలన్న లక్ష్యానికి, 4 వ సంవత్సరాంతానికి 830 మంది ఇంజనీయర్లు, 3650 మంది డిప్లమాదార్లు తయారైనారు. ఇదే కాలంలో మూడు చేతిపనుల శిక్షణ సంస్థలు కూడ తెరువబడి 4 వ ఏటి తుదివరకు 5121 మందికి శిక్షణనొసగబడినది. ప్రణాళికాంతంవరకు ఈ రంగంలో 7828 మందికి శిక్షణ నొసగబడును.

నేడే భద్రతాసంఘం సమావేశం

న్యూయార్క్, జులై 19

కాంగో పరిస్థితిని గురించి చర్చలు జరిపేందుకు భద్రతా సంఘం బుధవారం నాడు సమావేశం కాగలదని నేడిక్కడ ప్రకటించారు. అయితే ఈవార్త ఇంకా ధ్రువపరచబడలేదు. యూనో కార్యదర్శి డాగ్ నేడు రష్యా ప్రతినిధిని కలుస్తున్నాడు.

కర్నూలు పంచాయతి సమితి

కర్నూలు, జులై 19

కర్నూలు పంచాయితీ సమితి వ్యవసాయము, పశుపోషణ, విద్య, సాంఘిక విద్య, గ్రామీణ పారిశుధ్యము; పన్నులు; ఆర్థిక వ్యవహారముల స్థాయి సంఘములు కర్నూలు పంచాయతీ సమితి కార్యాలయములో శ్రీ యస్. రఘురామిరెడ్డిఅధ్యక్షతనసమావేశమై 1960 మేనెలలో సమితిలో జరిగిన వివిధ శాఖలలో అభివృద్ధి కార్యక్రమములు సమీక్షించిరి.

పల్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బందికి జీతములను యిచ్చుటకు, ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖాధికారి గారిని, కావలసిన మొత్తమును కేటాయించుటకు కోరుటకును.

1960 జూలై నెలలో పంచాయితీ సమితిలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల "బాలచిత్ర కళా ప్రదర్శనమును" నిర్వహించుటకై కార్యవర్గ సంఘమును ఏర్పాటుచేసి కార్యక్రమమును రూపొందించి ప్రదర్శనములను ఉత్తమస్థాయిలో నిర్వహించుటకునూ- కోట్లాల, ఎర్రకట్టుప గ్రామములలో ప్రాథమిక పాఠశాలలను స్థాపించుటకును; మిదివేముల, పెద్దపాడు, శకునాల గ్రామములో రస్తాలకు బండపరుపు చేయించుటకు తీర్మానములు చేసినవి.

మద్రాసులో శ్రీ కృష్ణమీనన్

మద్రాసు, జులై 19

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ వేళ అవడిలోని ఏర్ ఫోర్స్ పరికరాల డిపోను ఏర్ ఫోర్స్ స్టేషన్ వద్దగల ఆసుపత్రిని సందర్శించారు.

ఈ సాయంత్రమే శ్రీ మీనన్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

కేంద్రసిబ్బందికి ప్రస్తుత జీతాలు చాలు

దేశార్థిక పరిస్థితుల దృష్ట్యా ఆచార్య వినోబాభావే అభిప్రాయం

ఉజ్జయిని, జులై 19

దేశార్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రోద్యోగులకు ప్రస్తుతంగల జీతాల బొటాబొటిసరిబోతాయనిసర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావే ఘాటియా అనుచోట ఒక సమావేశములో ప్రసంగిస్తూ అన్నారు.

కేంద్రోద్యోగుల సమ్మెను గురించి ఆచార్య భావే వ్యాఖ్యానిస్తూ యీ సమ్మె ప్రజలలోని సంకుచితత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పుడు దేశార్థిక పరిస్థితి అంత దృఢంగా లేదు. పైగా సరిహద్దులలో చైనాదురాక్రమణ జరిగింపులు. దేశంలో అస్సాం కల్లోలము సంభవిస్తున్న రోజులలో కేంద్రసిబ్బంది సమ్మెను ప్రతివారూ చాల తీవ్రంగా ఆలోచించవలసి వస్తుందని భావే అన్నారు.

భావే యీ అభిప్రాయాన్ని ఆదివారంనాడు వెల్లడించారు.

ఇరాక్ విప్లవ రెండవ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, జులై 19

ఇరాక్‌విప్లవ రెండవ వార్షికోత్సవ సందర్భంగా ప్రధాని జనరల్ కాసిం శనివారంచేసిన ప్రసంగంలో ఇరాక్ రిపబ్లిక్‌కు భారత దేశం ఇచ్చిన నైతిక సహాయాన్ని ప్రస్తుతించారు. భారత దేశం గడచిన రెండు సంవత్సరాలలో గొప్ప పనుల చేయడమే కాక ఇరాక్ రిపబ్లిక్‌కు గూడా తోడ్పడిందన్నారు.

ఇరాక్ విప్లవోత్సవాలలో భారత దేశపక్షాన ఇరాక్‌లోని భారతరాయబారి చోప్రా భారత విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ సంయుక్తకార్యదర్శి వి. హెచ్. చక్రవర్తి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి, టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానముగాగల మెదకు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్లు అధికారప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం	అగ్రిమెంటు బాండ్ మొత్తము	పని పూర్తి చేయ వాయి సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటి ధరావతు	టెండరు పత్రముల వలసిన ధర	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్ము కపు తేది
	మహబూబ్ నగర్ జిల్లా							
1	మహబూబ్ నగర్ జిల్లాలో గద్వాల- రంగాపూరు రోడ్డుపై కైన్ 70 25, 94.50 మరియు 139.75 వద్ద మధ్యతరహా వంతెనల నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ. 3945/-	రూ. 3945--	30-6-61	రూ. 22-44	16-8-60	4-8-60 నుండి 13-8-60
2.	మహబూబ్ నగర్ జిల్లాలో గద్వాల- రంగాపూరు రోడ్డుపై కైన్ 171.08, 286.88, 413 00 435.84, 457.25, 468.68 మరియు 483.45 వద్ద చిన్నతరహా వంతెనల నిర్మాణము.	,,	రూ. 2813/-	రూ. 2813/-	30-6-61	రూ. 21-42	16-8-60	4-8-60 నుండి 13-8-60
	మెదక్ జిల్లా							
3	మెదక్ జిల్లాలో నంగారెడ్డి- తూప్రాన్ రోడ్డు మొదట 7 మైళ్ళలో చిన్నతరహా మేసన్రీపనుల నిర్మాణము I సెక్షన్.	,,	రూ. 1613/-	రూ. 1613/-	30-8-61	రూ. 17-94	16-8-60	4-8-60 నుండి 13-8-60
4.	మెదక్ జిల్లాలో నారాయణఖేడ్- రాయపల్లి రోడ్డులోమైలు 0/0-11/4 లో చిన్నతరహా మేసన్రీ పనుల నిర్మాణము.	,,	రూ. 2195/-	రూ. 2195/-	30-8-61	రూ. 19-38	29-8-60	16-8-60 నుండి 27-8-60
5.	మెదక్ జిల్లాలో నారాయణఖేడ్- రాయపల్లి రోడ్డులో మైలు 1/0-4/0 లో మధ్యతరహా వంతెనల (ఆర్. సి. సి. వంతెనలు) నిర్మాణము.	,,	రూ. 3650/-	రూ. 3650/-	30-8-61	రూ. 22-44	29-8-60	16-8-60 నుండి 27-8-60
6.	మెదక్ జిల్లాలో నారాయణఖేడ్- రాయపల్లి రోడ్డుపై మైలు4/0-11/0 లో మధ్యతరహా వంతెనల (ఆర్. సి. సి. వంతెనలు) నిర్మాణము.	,,	రూ. 3185/-	రూ. 3185/-	30-8-61	రూ. 21-42	29-8-60	16-8-60 నుండి 27-8-60

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువసంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకము పన్నుతో సహా రొఖ్ఖంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-0 గంటల నుండి సాయంత్రము 5-0 గంటలవరకు పొందవచ్చును.

మహమ్మదు ఉస్మాన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., మెదకుసర్కిల్ హెడ్‌క్వార్టర్స్ హైదరాబాదు.

రాష్ట్రంలో శనగ పంట

హైదరాబాద్, జులై 19

1959-60 లో రాష్ట్రంలో శనగ 2,82,200 ఎకరాల విస్తీర్ణములో పండించబడినట్లు అంచనా వేయటమయింది. పోయిన సంవత్సరము యీ పంటక్రిందవున్న భూమివిస్తీర్ణం 2,74,700 ఎకరాలు. అంటే ఈయేటి విస్తీర్ణం నిరుటిమీద 3 శాతం ఎక్కువగా వుంది.

తూర్పు గోదావరి, కర్నూలు, కడప, హైదరాబాదు, నిజామాబాదు, మెదక్, వరంగల్లు, కరీంనగరం, ఆదిలాబాదు జిల్లాలలో నిరుటికంటే ఈఏడు యెక్కువ విస్తీర్ణంలో వేయబడగా శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, నల్లగొండ, ఖమ్మం, మహబూబునగరం జిల్లాలలో తక్కువగానూ, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కృష్ణా, అనంతపురం జిల్లాలలో అదే విస్తీర్ణంలోనూ వేయటం జరిగింది.

శనగ కర్నూలు, హైదరాబాదు, నిజామాబాదు, మెదక్, కరీంనగరం, ఆదిలాబాదు జిల్లాలలో ముఖ్యమైన పంట. రాష్ట్రంలో పండే మొత్తంలో 76 శాతం పై జిల్లాలలోనే పండించబడుతోంది.

మొత్తం ఉత్పత్తి 34,100 టన్నులుంటుందని అంచనా. నిరుటిఉత్పత్తి 31,700 టన్నులు. గత ఐదేండ్లసగటు ఉత్పత్తి 38,700 టన్నులు. దీన్నిబట్టి ఈయేటి ఉత్పత్తి నిరుటిమీద 8 శాతం ఎక్కువగానూ, గత ఐదేండ్ల సగటు ఉత్పత్తిమీద 12 శాతంతక్కువగానూ వున్నట్టు తెలుస్తున్నది.

అవిసె పంట

1959-60 లో రాష్ట్రంలో యీ పంట క్రిందవున్న భూమి విస్తీర్ణము 71,500 ఎకరాలని అంచనా వేయబడింది. నిరుటి విస్తీర్ణం 67,700 ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణము 78,800 ఎకరాలు. ఈయేటి విస్తీర్ణం నిరుటిమీద 6 శాతం ఎక్కువగానూ, గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం మీద 9 శాతం తక్కువగానూవుంది.

తెలంగాణా ప్రాంతంతో పోల్చితే ఆంధ్ర ప్రాంతంలో యీ పంటక్రింద వున్న భూమి గణించతగినది కాదు. హైదరాబాదు, నిజామాబాదు, మెదక్, ఆదిలాబాదు జిల్లాలలో యిది ముఖ్యమైన పంట. రాష్ట్రంలో పండించే మొత్తం విస్తీర్ణంలో 96 శాతము పై జిల్లాలలోనే పండించడం జరుగుతోంది. ఆంధ్ర జిల్లాలలోనూ, తెలంగాణాలోని నల్గొండ, వరంగల్లు; ఖమ్మం, కరీంనగరం జిల్లాలలో యీ పంట చాల తక్కువగా పండించబడుతోంది.

ఈయేటి మొత్తం ఉత్పత్తి 4,000 టన్నులుంటుందని అంచనా. నిరుటి ఉత్పత్తి 3,800 టన్నులు. అంటే నిరుటిమీద ఈయేటి ఉత్పత్తి 5 శాతం ఎక్కువే.

నువ్వులు, ఆవాలు

తుది అంచనా నివేదిక ప్రకారము 1959-60 లో రాష్ట్రంలో నువ్వులు, ఆవాలు పండించిన భూమి విస్తీర్ణం 4,400 ఎకరాలు. నిరుటి విస్తీర్ణం 4,300 ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 3,100 ఎకరాలు. ఈయేటి విస్తీర్ణం నిరుటిమీద 2 శాతమూ, గత ఐదేండ్ల సగటు విస్తీర్ణంమీద 42 శాతం ఎక్కువ.

కృష్ణా, కర్నూలు, నిజామాబాదు, మెదక్, కరీంనగరం జిల్లాలలో నిరుటి విస్తీర్ణంలోనే ఈ యేడు కూడ వేయబడగా ఆదిలాబాదు, మహబూబునగరం జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ. శ్రీకాకుళం, కడప హైదరాబాదు జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనూ వేయడమయింది. విశాఖపట్నం, తూర్పు - పశ్చిమ గోదావరులు, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో యీ పంటక్రింద వున్న భూమి విస్తీర్ణం అతి స్వల్పం. ఈ సంవత్సరం ఉత్పత్తి 200 టన్నులు వుంటుందని అంచనా. నిరుటి ఉత్పత్తి కూడ ఇంతే.

తెలంగాణా ఉన్నత పాఠశాలల విద్యార్థి సంఘ సమావేశము

కరీంనగరము, జులై 19

కరీంనగరము జిల్లా తీరందాజ్ టాకీసులో తెలంగాణా మొత్తము ఉన్నత పాఠశాలల విద్యార్థి ప్రతినిధుల సమావేశము జులై 23,24 లలో జరుగుతుంది. కావున తెలంగాణా వివిధ పాఠశాలల ప్రతినిధులు ప్రతి పాఠశాలకు ఒక్కరు చొప్పున ఆనాటికి కరీంనగరమునకువచ్చి సమావేశము విజయవంతము చేయగలరనీ ఇందులో విద్యా పరిస్థితులు అసోసియేషన్ గురించి చర్చించబడునని శ్రీ యం. వి. నర్సింహారెడ్డి (కార్యదర్శి తెలంగాణా ఉన్నత పాఠశాలల విద్యార్థి సంఘము) ప్రకటించారు.

జనరల్ ఎన్నికలతీరున విద్యార్థి సంఘ ఎన్నికలు

ఎల్లారెడ్డి, జులై 19

మాధ్యమిక పాఠశాల యెల్లారెడ్డి పేటలో విద్యార్థి అసోసియేషన్ ఎన్నికలు గత 28 వ తేదీన సాధారణ ఎన్నికల తీరున ఉదయం మొదలు సాయంత్రము వరకు జరిగినవి. మరునాడు ఫలితములు ప్రకటించగా అధ్యక్షుడుగా మహమ్మద్ నబి, కార్యదర్శిగా ఎల్. నారాయణ సహాయ కార్యదర్శులుగా, సి హెచ్. వెంకట్రాది, పి. గాలయ్య, జి. చంద్రయ్య మహ్మద్ నస్రె, ఎస్. ఎల్లయ్య, ఎం. సత్తయ్య, టి. బాలయ్య, అనసూయ, ఎ. శంకర్‌లు ఎన్నికైనారు.

జూన్ 30 వ తేదీన శ్రీ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశమందు ఎన్నికైన విద్యార్థులచే ప్రమాణ స్వీకారము చేయబడినది.

శ్రీ వెంకటేశ్వర కృషిక్ విద్యాలయ సమితి నూతన ఎన్నికలు

సూర్యాపేట, జులై 19

స్థానిక గాంధీ పార్కులో డిప్యూటీ కలెక్టరు శ్రీ మజురుల్ హక్ అధ్యక్షతన సమావేశమై శ్రీ వెంకటేశ్వర కృషిక్ విద్యాలయ సమితి వారు నూతన కార్యనిర్వాహకవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

అధ్యక్షుపదవికి డిప్యూటి కలెక్టరును ప్రభుత్వం నామినేటు చేసినది.

ఉపాధ్యక్షు పదవికి శ్రీ గూడూరు రామానుజరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధ్యక్షుపదవికి శ్రీ వి. నారాయణమూర్తి ఎన్నుకోబడ్డారు. కార్యదర్శి పదవికి రెండు పేర్లు ప్రతిపాదింపబడినవి. (1) శ్రీ కోదాటి నారాయణరావు (2) శ్రీ జన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డి. ఎన్నిక జరిగి యిద్దరికి సమాన ఓట్లు రాగా శ్రీ కోదాటి నారాయణరావు తమ అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనిరి. శ్రీ జన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డి ఏకగ్రీవముగా కార్యదర్శి పదవికి ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గమునకు యీ క్రింది వారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనైనది:

శ్రీ వేములపల్లి వెంకట క్రిష్ణయ్య, శ్రీ ఉమ్మెంతల ఆప్పారావు, శ్రీ చకిలం రంగారావు, శ్రీ వేములపల్లి భాస్కరరావు, శ్రీ అనిరెడ్డి వెంకట రంగారెడ్డి, శ్రీ డాక్టర్ శర్మ, శ్రీ ఓరుగంటి రామనర్సయ్య, శ్రీ సంధ్యాల రంగారెడ్డి.

బస్తీ నల్లకుంట దళిత జాతీయ సంఘము ఎన్నికలు

హైదరాబాద్, జులై 19

నగర దళిత జాతీయ సంఘము అధ్యక్షుడు శ్రీ సి. ఈశ్వరరాజు అధ్యక్షతలో బస్తీ నల్లకుంటలో ఇటీవల దళిత జాతీయ సంఘమును స్థాపించిరి. ఈ క్రింది కార్యకర్తలు ఎన్నుకోబడ్డారు:

ఎం. నర్సిమ్మ అధ్యక్షుడు, కె. పోచయ్య ఉపాధ్యక్షుడు, ఎస్. మల్లేశ ఎం. దుర్గయ్య కార్యదర్శులు, ఎస్. నర్సిమ్మ కోశాధిపతి మరియు 10 మంది సభ్యులు. ఈసభలో నగర పురపాలక సంఘ సభ్యురాలయిన శ్రీమతి సి ఆశాదేవి హరిజన సమాజాభివృద్ధికొరకు అందరు ఐకమత్యముతో పాటుపడవలయునని మనవిచేశారు. శ్రీ ఎస్. శంకరయ్య కృతజ్ఞతాపందనముల నర్పించిరి.

పంచవర్ష ప్రణాళికా వారోత్సవము

నవాబుపేట, జులై 19

జనగామ తాలూకాలోని నవాబుపేటలో 15వ తేదీన ప్రణాళిక వారోత్సవ సందర్భములో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగినది. శుక్రవారము సంత (అంగడి) లో జరిగిన యీ సభలో అనేక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఈ ఉత్సవ బహిరంగ (ప్రణాళిక ప్రచార) సభను జనగామ బ్లాక్ అధ్యక్షులు శ్రీ డి. నరహరి అధ్యక్షత వహించిరి. ఇందు తాలూకా తహశీలుదారు మొదలగు అధికార వర్గము, బ్లాకులో వివిధ శాఖల అధికారులు, స్థానిక అధ్యాపక, విద్యార్థి బృందము, స్థానికులు, సేవా సంస్థల ప్రముఖులు పాల్గొనిరి. ప్రణాళిక ప్రగతిపై యీ దిగువవారు వివిధ ప్రగతులపై ఉపన్యసించిరి. శ్రీ శ్రీనివాసరావు (సూపర్వైజర్ పి. డబ్ల్యు. డి.). శ్రీ ఎస్. ఇ. ఓ. విద్య, ఆరోగ్యపు ప్రగతులపై శ్రీ ఎస్. సి. వేంకటాచార్య (స్థానిక ఉపాధ్యాయుడు). సహకార సంస్థల గురించి శ్రీ బి. జనార్దనాచార్య ఉపన్యసించిరి.

శ్రీ ఎం. శిద్దయ్య (అధ్యక్షులు మండల కాంగ్రెస్ కృతజ్ఞతలతో ఈ సమావేశము ముగింపబడెను. పిదప తేనీటి విందు జరిగెను.

మజ్లిస్ కౌన్సిలర్ల బాయ్‌కాట్

నుకిసెల కుటుంబాల ప్రతినిధులతో సంఘం ఏర్పాటు

హైదరాబాద్, జులై 19

పురపాలక వ్యవహారాలలో మజ్లిస్ కౌన్సిలర్లని బాయ్‌కాట్ చేసేందుకై హైదరాబాద్‌లోని 300 గుడిసెల కుటుంబాల ప్రతినిధులు యిటీవల సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈక్రిందివారు ఆయా పదవులకు ఎన్నికైనారు:

శ్రీమతి ఖదీజాబాను అధ్యక్షురాలు, బి. యం. రాజ్ ఉపాధ్యక్షుడు, భీంసేన్ ఉపాధ్యక్షుడు, కె. ఎం. ఖాన్. ప్రధాన కార్యదర్శి యం. ఆర్. గ్యానేశ్వర్ సహాయ కార్యదర్శి, మల్లేశం సహాయ కార్యదర్శి.

శ్యామ్‌ప్రసాద్ స్మారకసభ

తెనాలి, జులై 19

భారతకేసరి శ్రీ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్మారక పక్షోత్సవ సందర్భములో తెనాలి మండలి జనసంఘ ఆధ్వర్యాన తెనాలిలో ముఖర్జీహాలు నందు, మండల జనసంఘ అధ్యక్షులు శ్రీ యల్. రామనాథరావు (అడ్వొకేట్) అధ్యక్షతన సమావేశం జరిగినది.

సమావేశములో జిల్లా జనసంఘ కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు స్థానిక జనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. వి. గోపాలస్వామి కార్యదర్శి ఎ. ఎస్. మాణిక్యారావు, పి. రామారావు, జి. సత్యనారాయణగారలు శ్యాంప్రసాద్ గుణగణములను గురించి ప్రశంసించుచూ పదవీ వ్యామోహంతో గాక, నిష్కల్మషమైన సహృదయతతో స్వదేశానికి సర్వవిధముల సేవచేసి తన కర్తవ్య నిర్వహణలోనే ఆత్మబలిదాన మొనర్చిన నిష్కళంక దేశభక్తుడనీ, అట్టి త్యాగశాలి అయిన ప్రజానాయకుని అడుగుజాడలలో మరికొంతకాలము నడచుకొనే అవకాశము లేకపోయినప్పటికీ ఆయన ఆశయములను నెరవేర్చుట ద్వారా మనము వారి ఆత్మశాంతికి దోహదము చేయవలెనని చెప్పి వారికి శ్రద్ధాంజలి సమర్పించిరి.

తదుపరి ఈ క్రింది తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించిరి.

లోకసభ భవనములో ప్రస్తుత మంచబడిన ప్రముఖుల చిత్రపటములతో బాటు త్యాగమూర్తి శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటమునుగూడ ఏర్పాటు చేయవలెనని కేంద్ర ప్రభుత్వము వారిని కోరిరి.

ఆల్యాబాదు పాఠశాలలో మోడల్ పార్లమెంటు

ఆల్యాబాదు, జులై 19

మేడిచల్ తాలూకాలోని ఆల్యాబాదు గ్రామములోని జూనియర్ బేసిక్ మిడిల్ స్కూల్ ఉపాధ్యాయులంతా సమావేశమయి ప్రజాస్వామ్య ప్రభుత్వ మేవిధంగా వుంటుందన్న విషయం విద్యార్థులకు గ్రామస్థులకు తెలిసేటట్టుగా తామేమంత్రిమండలియై ఒక నమూనా పార్లమెంటు 28 జూన్ ఏర్పాటుచేసిరి. పాఠశాల విద్యార్థులే ప్రజలుగాను ఆయాశాఖలకు ఉపాధ్యాయులే మంత్రులుగాను వ్యవహరించారు.

సమావేశము భగవత్ప్రార్థనతో ప్రారంభమయినది. స్కూలువిద్యార్థులందరు సమావేశములో పాల్గొనిరి. సభాధ్యక్షుని సలహాప్రకారము ఎన్నికలు యీవిధముగా జరిగినవి.

శ్రీ ఎస్. బాల్‌రాజ్ రెడ్డి (అధ్యక్షుడు), శ్రీ కె. క్రిష్ణారావు (ముఖ్యమంత్రి), శ్రీ ఎం. దివాకర్ రెడ్డి (హోంమంత్రి), శ్రీ ఎస్. శ్రీనివాస్య (శుద్ధత మంత్రి), శ్రీ పి. ఎం. క్రిష్ణారావు (అభివృద్ధి మంత్రి), శ్రీ మహ్మద్ అబ్దుల్ రషీద్, మరియు కె. క్రిష్ణారావు (ఆటలమంత్రి), శ్రీ మహ్మద్ అక్బరలీ (ఇతర వ్యవహారముల మంత్రి), శ్రీమతి టి. ఎస్. గణేశ్ బాయి మరియు ఎస్. ఇ. శీనుల (సహకారమంత్రులు), శ్రీ కె. ఎం. రాములు (రక్షణ, సాంస్కృతిక కార్యకలాపముల మంత్రి), శ్రీ ఎం. ఆచారి (ఇన్‌ఛార్జి మినిష్టర్), శ్రీ టి. ఎస్. నాగభూషణము (స్పీకర్) మరియు టి. శ్రీరాములు (విద్యార్థుల జనరల్ సెక్రటరీగా ఎన్నుకోబడినారు

కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ

విజయవాడ, జులై 19

ఆంధ్రప్రదేశ్‌లోగల వివిధ ప్రాంతాలలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థల ప్రతినిధుల సమావేశం ఒకటి స్థానిక వాణిజ్య పరిశ్రమల సంఘ కార్యాలయంలో ఇటీవల ఇక్కడ శ్రీ కొట్టూరి సీతయ్య గుప్త అధ్యక్షతన జరిగింది. శ్రీ సీతయ్య గుప్త ఆంధ్రప్రదేశ్ వ్యాపారస్తుల సంఘం (హైదరాబాదు) అధ్యక్షులుగా వుంటున్నారు. గుంటూరులోని భారత ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులైన శ్రీ మద్ది సుదర్శనం వ్యాపారస్తుల, వాణిజ్య వేత్తల క్షేమం దృష్ట్యా రాష్ట్రంలో ఒకే సంస్థ వుండవల్సిన ఆవశ్యకతను గురించి సభ్యులతో ప్రాథమిక చర్చలుజరిపి ఈ సంస్థకు అంతా సహకారం ఇవ్వాలని కోరారు. హైదరాబాదుకు చెందిన వస్త్ర వ్యాపారస్తుల సంఘ అధ్యక్షుడు శ్రీ జెట్టి కుమారస్వామి, శ్రీ తారాచంద్ అగర్వాల్, భీమవరం వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ బొండాడ బంగారురాజు ప్రభృతులు ఈ సమావేశంలో ప్రసంగించారు. అనంతరం ఏకగ్రీవంగా కాన్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని సభలో తీర్మానించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూగల వాణిజ్య పారిశ్రామిక మండలులను ఈ సంస్థకు అఫిలియేట్ చేస్తూ తీర్మానించారు. ఈ సంస్థ కేంద్ర కార్యస్థానం హైదరాబాదులోనూ, ప్రాంతీయ కేంద్రం విజయవాడలోను వుంచాలని తీర్మానించారు. తర్వాత ఎన్నికలు జరిగాయి.

దగ్గుపాడు కాల్వ పథకం

ప్రభుత్వం అత్యవసర పథకంగా చేపట్టాలని ఒక విజ్ఞప్తి

గుంటూరు, జులై 19

గుంటూరుజిల్లా జనసంఘ కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు ఇలా వ్రాస్తున్నారు:

"గుంటూరు జిల్లాలో కృష్ణానది ఒడ్డునవగల సీతానగరంనుండి దగ్గుపాడు వరకు నుమారు అరువది నాలుగుమైళ్ళు పొడవుగలిగి గుంటూరు, బాపట్ల తాలూకాలలో ప్రవహించి ఒకటిన్నర లక్షల ఎకరాల భూమి సస్యశ్యామలమై ప్రతి సంవత్సరము ఇరువది రెండున్నర లక్షల బస్తాల ధాన్యము అవ్వగలిగియుండుటయేగాక త్రాగు నీటికొరకు అష్టకష్టాలననుభవించుచున్న డెబ్బది గ్రామాల ప్రజలకు త్రాగటానికి నీరు అందించుచూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ప్రతిఫలమునిచ్చు చున్న నీటి తరహా పథకమై నుమారు పదిహేను సంవత్సరాలనుండి ప్రజలచే ఆందోళన జరుపబడుచున్నట్టి "దగ్గుపాడు హైలెవల్ కానల్ స్కీము"ను గురించి ఇటీవల హైదరాబాద్‌లో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగినప్పుడు రైతులు కొంత భర్పు భరిస్తే ఈ స్కీమును అమలు పరచుటకు ప్రభుత్వము సుముఖత తెలియపరచినట్లు తెలియుచున్నది.

తదుపరి రేపల్లెలో జరిగిన రాజకీయ మహాసభలందు రైతులనుండి ఏమీ కోరకుండగనే ఈ కాల్వ నిర్మాణమునకు ప్రభుత్వం పూనుకొనాలని తీర్మానించటం వెంటనే పరుచూరులో జరిగిన సభలో ప్రభుత్వోద్దేశానికి అనుకూలంగా తీర్మానించటం జరిగినట్లు తెలియుచున్నది. ఈ విధంగా ఒకేజిల్లాకు, ఒకే సంస్థకే గాక ప్రభుత్వపార్టీకి సంబంధించిన నాయకులు విరుద్ధ అభిప్రాయాలతో దీనికొరకు కృషిచేసిన ఇది వీరివలన ఎంతవరకు నిర్వాహకమగును? మన కష్టములు యిప్పటిలో తీరునా! అని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుచున్నారు.

కాబట్టి అట్టి ఆందోళనకు తావు లేకుండా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వమువారు ఒకవేళ ఏ కారణాన్నైనా పురస్కరించుకొని, ప్రతిఫలం రాని నూతన సచివాలయంలాంటి భవన నిర్మాణాలనైనా వాయిదా వేసుకొనవచ్చును గాని ప్రతిఫలాన్ని ఇచ్చే యిట్టి చిన్ననీటి తరహా పథకాన్ని మాత్రం వాయిదా వేయటం తగదు.

కాబట్టి లక్షలాది ప్రజలకుపయోగపడు ఈ పథకాన్ని అనవసరముగా దీర్ఘకాలము జరుపక అత్యవసర పథకముక్రింద నిర్ణయించి ఈ సంవత్సరం ఆగస్టు పదిహేను స్వాతంత్ర్య దినోత్సవము నాడు ఈ దగ్గుపాడు కాల్వ నిర్మాణమునకు ప్రారంభోత్సవము జరుపవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వము వారికి విజ్ఞప్తి చేయుచున్నాను."

లేఖావళి

చేటి చేనేత సమస్య

ఆర్యా!

పని అంటూ ఉన్నప్పుడు ఏదో కాస్త సంపాదించుకొని జీవితమును ఏలాగో గడపాలంటే, రోజురోజుకీ యేదియో ఒక అడ్డంకి పెనవేసుకొని పచ్చుట సహజము. కాని అసాధారణ మరియు అవ్యక్తమైన క్లిష్ట పరిస్థితు లేర్పడినప్పుడు, మానవుని దైనందిన జీవితము గడుచుట కష్టతరము. గత మాసం వరకు నూలు రేట్లు కొంత అధికమైనప్పటికి చేనేతబట్టలు గిరాకీ మైములో బాగుగా విక్రయించబడినవి కాని ఇప్పుడు గిరాకులులేని సమయానికే నూలు ధరలు విపరీతంగా పెరుగుట ఆశ్చర్యముగా నున్నది. మొన్నటివరకు రంగుల రేట్లు విచ్చలవిడిగా పెరిగి ఇప్పుడు కొంచెం తగ్గుముఖము పట్టేసరికి తిరిగి నూలు ధరలు దినదినమునకు ఆకాశమునంట పెరుగుచున్నవి.

ఇలాంటప్పుడు చేనేత సహకార సంఘాలవారు కాని లేక ప్రత్యేక పారిశ్రామికులే కాని ఎక్కువ ధరలకు నూలు కొని ఉత్పత్తి చేయించిన వస్త్రముల గిట్టింపు రేట్లు మునుపటి కంటే అధికమైన రేట్లతో అమ్ముట దుర్లభముగానున్నది. పైగా ఇప్పుడు మార్కెటింగ్ లేకపోబట్టి చౌకధరలకు విక్రయించదలచినను కొనుగోలు దారులు కన్పించడంలేదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు సబ్సిడీ డబ్బు రూపములో యిచ్చుటకంటే నూలుపై సబ్సిడిచ్చి చౌకధరలకు చేనేత పారిశ్రామికులకు నూలును సరఫరాచేయు వ్యవస్థ చేసినచో చేనేత పరిశ్రమకు మరియు పారిశ్రామికునకు ఎంతో మేలుగా నుండునన్నటలో సందేహము లేదు. లేనిచో చేనేత వస్త్రములపై నిచ్చు సబ్సిడి డబ్బు నూలు ధరలు అమితంగా పెరుగుచుండుటవలన నిరుపయోగమగును. కొన్ని మాసముల క్రిందటి నూలు ధరలకు యిప్పటిధరలకు ఎంతో తారతమ్యము కలదు. అనగా ప్రతి నెంబరు పెట్టె నూలుధర రూ. 6, 7ల వరకు పెరిగిపోయినది. దీనివలన ప్రతి కొనుగోలుదారుడు నూలును ఖరీదు చేయుటకు భయాందోళనలు చెందుచున్నాడు. ఇన్ని కారణములచే చేనేత పారిశ్రామికునికి చేతినిండా పని లభించకపోవుచున్నది. చేనేత సహకార సంఘములవారికి మరి యితర పారిశ్రామికులకు యీ పరిస్థితులు యెంతో నిరుత్సాహమును కలిగించుచున్నవి.

కావున ప్రభుత్వము ఈవిషయమై దయతో వెంటనే తగు శ్రద్ధ వహించి చేనేత పరిశ్రమ శాశ్వత మనుగడకై అవసరపడు చర్యలను, ముఖ్యముగా నూలు ధరలను అదుపులో పెట్టుటకై వెంటనే తగు చర్యలు తీసుకొనుట ఎంతేని అవసరమైయున్నది. ఇట్లు

పాయిని వెంకటేశం

235, చికడ్ పల్లి, హైదరాబాద్.

తొలగింపబడిన సీనియరు వాలంటరీ ఉపాధ్యాయులు

ఆర్యా!

నేను గర్జవపల్లి తా. సిరిసిల్లా గ్రామమున వాలంటరీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా ప్రభుత్వము వారి చేత జనవరి 6_1952 నాడు నియుక్తుడనైతిని. క్రమముగా పనిజేయుచు పై అధికారుల మెప్పు పడసితిని. ఇట్లుండ నన్ను ఫిబ్రవరి 26_1955 నాడు మూడు సంవత్సరముల రెండు నెలల సర్వీసుగల వారిని తొలగించిరి.

ప్రభుత్వమువారు నాతరువాత అనగా 1955-56_56-57_57_58 సంవత్సరములలో తొలగించిన ఉపాధ్యాయులను మరల ఉపాధ్యాయులుగా తీసికొని వారికి కొంత గడువునిచ్చి "మిడిల్ ప్యాస్" చేసికొన నాదేశించింది. అట్లే 1954-55 సంవత్సరమున తొలగించిన ఉపాధ్యాయులను ఉద్యోగములో చేర్చుకొననందున నావంటి బీద ఉపాధ్యాయులెందరో ఈ కరువు కాలమున కుటుంబములతో బాధపడుచున్నారు.

ఇంతవరకెన్నియో మారులు దరఖాస్తులద్వారా, పత్రికా ప్రకటనముల ద్వారా ప్రభుత్వము వారికి మనవిజేసితిని కానిఅది వారిదృష్టికి రానట్టున్నది.

మా ఉపాధ్యాయులకుద్యోగమిచ్చి గవర్నమెంటువారు సంగినచో మేము గూడా "మిడిల్ పాస్" చేసికొనగలమని విన్నవించుచున్నాను.

ఈ విషయమున ఉపాధ్యాయ సంఘమువారు శ్రద్ధ గైకొనగలందుకు ప్రార్థన. ఇట్లు

నామాపురము జిల్లా_కరీంనగరము. | విన్నవించు ఎన్. వెంకట్ (లక్ష్మరాజు.)

వాయిదాపడిన దక్షిణ భారత పారిశ్రామిక పర్యటన

ఆర్యా!

గత మే నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌గారు లఘు కుటీర పారిశ్రామికుల ఉపయోగార్థం దక్షిణ భారత పర్యటన నేర్పాటు చేసిరి. అది వాయిదా పడింది కూడా. వాణిజ్య పారిశ్రామిక శాఖాధికారుల వైఖరి ఈ పర్యటనకు పూనుకున్న ఆంధ్ర పారిశ్రామికులందరికి నిరుత్సాహకారణమైనది.

ఇప్పుడు లఘు పరిశ్రమలు స్థాపించిన ఇదివరకే లఘు పరిశ్రమలను నడుపుచున్న పర్తకులందరు ప్లాన్లు నచ్చునని పైపర్యటనను నిర్ణయించారు. మే 17 నుండి జూన్ 2 వరకు పర్యటన జరుగగలదని ప్లాన్లు సేవారు రు. 100 చొప్పున భోజన వసతులకు భరించవలసియుంటుందని మైసూరు, విజయవాడ, మదరాసు, కోయంబత్తూరు, పోరనూరు మున్నగు ప్రాంతాలను సందర్శించాలని ప్రకటించినారు. అన్ని జిల్లాలలో తలసరి అడ్వాన్సుగా రు. 50 లు చొ॥న వసూలు చేసినారు.

కాని తీరా పర్యటన వాయిదాపడి మనియార్డరు ఖర్చులుపోను అడ్వాన్సులు వాపస్ చేశారు. పారిశ్రామికులు పర్యటనకు గావించిన యేర్పాట్లు వృథాఅయినవి. కాగా వాయిదా వేసుకున్న ఇతర పనుల నష్టం జరిగింది. కారణం తెలుపకుండానే తీరా సమయానికి పరిశ్రమలశాఖవారు పర్యటనను విరమించామని వ్రాశారు.

అయితే వాణిజ్య పారిశ్రామిక శాఖాధికారులు మంత్రిగారు మాత్రం అనుకున్న ప్రకారం దక్షిణ భారత యాత్రను కొనసాగించారు. పారిశ్రామికులు, నూతన పారిశ్రామికులకు బదులు వీరు మాత్రం తమ పర్యటనవల్ల వివరాలను పరిశీలించగల్గారు. పారిశ్రామికులకుకూడా ఈ ప్రయోజనం చేకూరియుంటే యెంతో బాగుండేది. కాని ఆ భాగ్యం అధికార్లకు మాత్రమే చేకూరింది.

ఇప్పుడు ప్రభుత్వం తిరిగి ఉత్తర భారత పారిశ్రామిక విజ్ఞానయాత్ర నేర్పరుస్తామని ప్రకటించినారు. కాని మొన్ననే చేతులు కాల్చుకున్న పారిశ్రామికులు అట్టే ఉత్సాహం చుపుట లేదు. అయినా ఈ ఉత్తరదేశ పర్యటనైనా వాయిదాపు గురికాక జయప్రదం కావాలని ఆశింపవలసి వస్తూవున్నది.

అధికార్లు మరోసారి పారిశ్రామిక యాత్రికులను నిరుత్సాహపరచకుందురు గాకయనివాంఛిస్తున్నాను. ఇట్లు

యం. సత్యనారాయణ (కార్యదర్శి) పరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

రసాయనిక ఎరువుల పంపిణీ చిక్కులు

ఆర్యా!

గత సంవత్సరంలో గుంటూరు జిల్లా కోఆపరేటివు మార్కెటింగ్ సొసైటీకి అధ్యక్షులుగా శ్రీ మంగిన వెంకట్రాజు (ఎం. ఎల్. ఏ.)గారు ఎన్నికైన తరువాత యీ జిల్లాలో రసాయనిక ఎరువులు, రైతులకు సక్రమ, సకాలములో పంపిణీ జరుగుటకుగాను చలువాట్ల వారి బ్రాంచీలు పెట్టి రైతులకు సకాలములో ఎరువులు అందించియున్నారు. ఈసారు, ఆ కుమళ్ళకుఅమోనియం సల్ఫేట్, దొరకక రైతులు చాలా బాధపడుచున్నారు. అదును మించిపోవుచున్నది. గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ వారి బ్రాంచీలు లేని కారణము చేతను రసాయనిక ఎరువులు పంపిణీ విధానములో శ్రీ గవర్నమెంటువారు క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టినందువల్లను యీ క్రొత్త పద్ధతి రైతులకు తెలియకపోవుటవల్ల అదునుకు ఎరువులు దొరకక చాలా బాధలు పడుచున్నారు, గానగుంటూరు జిల్లా కోఆపరేటివు మార్కెటింగు సొసైటీవారు గత సంవత్సరంలో జరిపిన పంపిణీ విధానమునే జరిపించవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిని కోరుతున్నాను.

ఇట్లు

గోలి వీరాంజనేయులు

గుంటూరు టి. సి. సి. కార్యదర్శి

దొంగ నమూనా రూపాయి నోట్లు

ఆర్యా! ఇక్కడ మహాపాయినోట్లవంటివి నమూనా కాగితాలమీద అచ్చువేసి బజార్లలో అమ్ముచున్నారు. వాటిని బజార్లలో అమ్మకుండా పోలీసుశాఖ వారు శ్రద్ధతీసుకోవలయును. మాదుకాణముయందు తొందరలో ఇటువంటి దొంగ రూపాయి కాగితము తీసుకొనియున్నాము. ఇదేవిధముగా మోసగింపు జరిగినచో చాలా కష్టముగా యుండును.

ఇట్లు,

ఎల్. సత్యనారాయణ

సిద్దంబర్ బజార్, హైదరాబాద్.

(4 వ పేజీ చూడుడు)

రు. 5/- లకు రేడియో

ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకు యిది ప్రవేశపెట్టబడినది. పరిమితమైన స్టాకు నిరాశ చెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ R- 10/ Amritsar.

మీ ఉదయపు క్షౌరము కోసం

త్వరితంగా, నున్నని క్షౌరములకోసం, గోద్రెజ్ క్షౌరపు సబ్బునే వాడండి...ప్రక్క లేక రౌండ్, శుద్ధమైన, కమనీయమగు కాయగూరల నూనెలతో తయారు చేయబడినది. హాయి గొలిపే లావెండర్ పరిమళమును, దాని పేపు నింపుడే మీ గడపంటి మడుగును గలది.

గోద్రెజ్ షేవింగ్ స్టిక్, టి-ఆ తోగూడినట్టిది కూడ: (పేటెంట్ హెక్సాక్లోరోఫిన్) చర్మము తెగేకాట్ల వల్ల, రేగుట వల్ల కలిగే ప్రమాదమును తగ్గించుతుంది.

Godrej గోద్రెజ్ క్షౌరపు సబ్బులు


గ్రైపోజోన్
గ్రైప్ వాటర్
GRIPOZONE
GRIPE WATER
for children
హితవ

లలిత కళలకు నూతన ప్రోత్సాహం

సర్ విలియమ్ ఎమ్రిస్ విలియమ్స్ వివరణ

గత 20, 25 సంవత్సరాలలో బ్రిటన్‌లో లలిత కళలు చాలా అభివృద్ధిచెందినవి. నాణ్యంలోనూ, ప్రదర్శనలు ఎక్కువ కావడంలో మాత్రమే కాదు, ప్రజల ఆదరణకూడా చాలా ఎక్కువైంది.

బ్రిటిష్ సంప్రదాయము కాదు బాలట్. కానీ డేమ్ నిన్నెటీ డివెలా చిన్న బాలట్ స్కూల్ ప్రారంభించిన తరువాత 30 సంవత్సరాల్లో బ్రిటన్‌లో బాలట్ చాలా అభివృద్ధి చెందినది. రష్యాలో రెండు శతాబ్దాలుగా పని చేస్తున్న బాల్షాయ్ బాలట్‌కు పిలుగాఉన్నది ఇప్పుడు రాయల్ బాలట్.

ఓపెరా విషయంలోకూడాఅంతే. మాతృభాష్యాయం ప్రారంభమైనది. ఓపెరా పాటగాండ్రలోగానీ, తదితర విద్వాంసులలోగానీ ఇంతవరకూ రాయల్ ఓపెరా కేంద్రానికి బ్రిటిష్ పౌరులు సమకూరలేదు. ఇప్పుడు చాలా మంది సమకూరారు. లండన్‌లో యిప్పుడు రెండు ఓపెరా కంపెనీలు పని చేస్తున్నవి. వాటి ప్రదర్శనలకు బాగా వస్తున్నారు ప్రజలు. ఏడాదికి 30 వారాలు పట్టణాలలో పర్యటనలు జరుపుతవి యీ కంపెనీలు.

బి. బి. సి. రేడియో ఆర్కెస్ట్రాలు కాక బ్రిటన్‌లో ఎనిమిది సింఫానీ ఆర్కెస్ట్రాలు వుండడాన్నిబట్టి ఇతర కళలకు లభించుతున్న ప్రజాదరణ విశదమవుతుంది.

నాటకకళ:- ఓల్డు విక్, స్ట్రాట్ ఫర్డు సంస్థల నాటకాలు ప్రపంచమంతటా ప్రసిద్ధిచెందినవి. విదేశాలనుంచి ఆహ్వానాలు వస్తున్నవి కూడా. రాష్ట్రాలలో ఇంకా 50 నాటక కంపెనీలున్నవి. ప్రదర్శన కళలు కూడా విశేషంగా ప్రజాభిమానం పొందుతున్నవి.

ఈవిధంగా బ్రిటన్‌లో లలితకళలు అభివృద్ధి చెందడానికి చాలా కారణాలు చెబుతారు. తీరిక యెక్కువ కావడం ప్రజల విద్యాపాటవం పెంపొందడం రేడియోలు వాడుకలోకి రావడం వంటివి చాలా కారణాలు చెబుతారు. ఇంకొక ముఖ్యమైన సంగతి. సంగీతం, నాటకం, ఓపెరా, బాలెట్ కళలను ప్రోత్సహించవలసిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించింది.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యీ ప్రజాస్వామిక సూత్రాన్ని గుర్తించింది బ్రిటిష్ ప్రభుత్వం. కళా పరిషత్తును ఏర్పాటుచేశారు. ప్రభుత్వ పెత్తనమేమీ ఉండదు. పార్లమెంటు మంజూరుచేసే డబ్బుతో కళలలో కళల అభ్యున్నతికి పనిచేసే సంస్థలన్నింటికి పంచుతుంది. కళాప్రదర్శనలను ఏర్పాటుచేస్తుంది.

ప్రజల పోషణే తక్కువ:- కళలను ప్రభుత్వం పోషించే అభిప్రాయము బ్రిటన్‌కు కొత్త. ఈనాడైనా కళల అభ్యున్నతి ప్రజల ఆదరాభిమానాల మీదనే ఎక్కువఆధారపడిఉంటోంది. కొన్ని దేశాలలో కళల అభివృద్ధికి ప్రభుత్వమిచ్చే డబ్బుతో పోల్చితే బ్రిటిష్ ప్రభుత్వమిచ్చే డబ్బు ఏమంత ఎక్కువకాదు. ఏమైనా కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలనే సూత్రాన్ని దేశంలోని రాజకీయ పక్షాలన్నీ ఆమోదించినవి.

నాటక, సంగీత కళలకు పురపాలక సంఘాలు డబ్బువెచ్చించే అధికారమిచ్చే చట్టం 1948 లో అమలులోకి వచ్చింది.

ప్రశంసించదలచిన సంగతి మరొకటి. కళల అభ్యున్నతికి అని కేటాయించే డబ్బును పంచడానికి విస్తృతమైన సిబ్బంది యేమీలేదు బ్రిటన్‌లో. లలిత కళల మంత్రిత్వ శాఖవంటిదేమీలేదు. నాటక మండలులూ, ఇతర కళా కేంద్రాలూ, ఆర్థికంగా స్వయం పోషకంగా ఉండేట్టు చూస్తున్నారు.

కళలకు ఇంకొక రకం ఆదరణ రూపొందుతోంది బ్రిటన్‌లో ఇప్పుడిప్పుడే. మంచి పౌరుల మాదిరిగానే మంచి పనులన్నింటిని మంచి పారిశ్రామిక వాణిజ్య సంస్థలు కూడా ప్రోత్సహించాలనే సూత్రాన్ని బ్రిటన్‌లో గుర్తిస్తున్నారు. తమ తమ పట్టణాలలోని కళా మండలులనూ, ఇతర కళా కేంద్రాలనూ వ్యాపారస్థులూ, ప్రముఖుల యజమానులూ ప్రోత్సహిస్తున్నారు.

ఈ విధంగా కళలను ప్రోత్సహించే కృషిలో వ్యాపారస్తులూ, పరిశ్రమల యజమానులూ ప్రభుత్వంతో సహకరిస్తున్నారు.

ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయాభివృద్ధి

ట్సున్‌వెన్ విషయీకరణ

పెకింగ్, జులై 18

చైనా వ్యవసాయాన్ని గురించి ట్సున్‌వెన్ యిలా వ్రాస్తున్నారు:

"వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల్లో యాంత్రికీకృత ప్రాతిపదికమీద వేగంగా అభివృద్ధి చేయటానికి చైనా పూనుకొన్నది. సాధ్యమైనంత త్వరలో యీ విషయాన్ని సాధించటానికి వ్యవసాయ క్షేత్రాలకు తోడ్పడేందుకు పారిశ్రామిక రంగాన్ని సమీకరిస్తున్నది.

ఇటీవల వ్యవసాయ రంగానికి అవసరమైన యంత్రాలనూ, పనిముట్లనూ పారిశ్రామిక రంగం అధిక సంఖ్యలో ఉత్పత్తిచేస్తున్నది. అందుకోసం కొత్త యంత్రాగారాలుకూడా నెలకొల్పబడ్డాయి. గ్రామీణ ప్రజా కమ్యూన్లకోసం సాంకేతిక నిపుణులకు శిక్షణ యివ్వబడుతున్నది. నేడు వ్యవసాయ క్షేత్రాలకు యిటువంటి సహాయం ఇంకాయెక్కువ నిష్పత్తిలో జరుగుతున్నది.

ఈ సంవత్సరం మొదటి మూడు మాసాల్లో యంత్రాగారాలు వ్యవసాయ యంత్రాలను 82 శాతం అధికంగా ఉత్పత్తిచేశాయి. హార్వెస్టర్ కంబైన్లు 4.8 రెట్లు, ట్రాక్టర్లు 9.3రెట్లు అధికంగా ఉత్పత్తి చేయబడ్డాయి' అంతేగాక, వ్యవసాయ యంత్రాలను ఉత్పత్తిచేసేయంత్రాగారాలు గ్రామీణ ప్రజా కమ్యూన్లకు 9,000 ట్రాక్టర్లనూ, 60,000 వ్యవసాయ యంత్రాలనూ బాగుచేసిపెట్టాయి. వ్యవసాయాన్ని యాంత్రికీకృతం చేయటానికి జరుగుతున్న మహత్తర కృషిలో ఇది కొంత భాగం మాత్రమే.

యంత్రాగారాలు కమ్యూన్లతో సన్నిహిత సంబంధాను కలిగివుండటంద్వారా వ్యవసాయం ఆధునికీకరణకు తోడ్పడుతున్నాయి. ఉత్తర చైనాలోని షాన్సీ రాష్ట్రంలో 1,700 ఫ్యాక్టరీలు గ్రామీణ ప్రాంతాల్లోని 900 కమ్యూన్లతో సంబంధాలను స్థాపించుకొన్నాయి. కియాంగ్సూ రాష్ట్రంలోని యంత్రాగారాలు 800 ప్రజాకమ్యూన్లతో సంబంధాలను నెలకొల్పుకున్నాయి. ప్రజా కమ్యూన్లు రసాయనిక యెరువులను ఉత్పత్తి చేసుకోటానికి 2,500 చిన్న యంత్రాగారాలను యేర్పాటు చేసుకొనేందుకు యంత్రాగారాలు తోడ్పడ్డాయి. 10 వేల మంది సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇచ్చాయి.

గ్రామీణ ప్రాంతాలకు పోయి ప్రజాకమ్యూన్లకు సహాయంచేసే అలవాటు నగర కార్మికులలో ఎక్కువవుతున్నది. హోపెయ్ రాష్ట్రములో ఫ్యాక్టరీ కార్మికులకూ గ్రామాల్లోని వృత్తులు చేసుకొనేవారికీ మధ్య యేర్పడిన సహకారం యొక్క ఫలితము యేమిటంటే గత కొలది మాసాలలో 300 కొత్తరకాల పనిముట్లు, యంత్రాలు తయారు చేయబడ్డాయి. ఆవిరి పంపులు పశుగ్రాసాన్ని త్రుంచే యంత్రాలు మొదలైనవికూడా ఇలానే తయారు చేయబడ్డాయి. షాంఘై కార్మికులుకూడా ఇలానే 300 రకాల కొత్త యంత్ర సాధనాలను తయారు చేసిపెట్టారు.

ఇటువంటి కమ్యూనిస్టు సరళి సహకారం ప్రతిచోటా కొనసాగుతున్నది. చైనాను ఆధునిక పరిశ్రమలు వ్యవసాయంగల దేశంగా మార్చటానికి కనీవినీ యెరుగని కృషిని జరుపుతున్న ఒకే సోషలిస్టు కుటుంబపు సభ్యులుగా కార్మికులను కర్షకులను తయారు చేస్తున్నది."

కర్నూలు జిల్లా అఖిల వెనుకబడిన జాతుల సంఘం

కర్నూలు, జులై 19

కర్నూలుజిల్లా వెనుకబడిన జాతుల సంఘ కార్యవర్గ సమావేశము యీ నెల 12న్నోవారంలో ప్రెసిడెంటు జి. అబ్దుల్లా సాహెబ్ అధ్యక్షతన జరిగినది. ఈక్రింది తీర్మానము ఆమోదింపబడినది:

"ప్రభుత్వము కులముల బట్టిగాక ఆర్థిక స్థితినిబట్టి ఉచిత విద్యా ఉద్యోగ సౌకర్యములు కలుగ జేయబడునని నూతనముగ యిటీవల జారీచేసిన ఉత్తర్వువలన కులములబట్టి యిదివరకు యీ వర్గములవారికి లభించుచున్న సౌకర్యములకు యిబ్బందులు కలుగునని ప్రభుత్వ ఉత్తర్వును ఉపసంహరించుకొని అధిక సంఖ్యాకులైన యీ వర్గములవారికి యిదివరకు మాదిరి కులముల బట్టి సహాయము చేయవలయును"

కేంద్ర సిబ్బంది సమ్మెను వ్యతిరేకిస్తూ కూడా అప్పట్లో తీర్మానించబడింది.

తృతీయ ప్రణాళిక, పెట్టుబడి, వ్యయం

న్యూఢిల్లీ, జూలై 18

తృతీయ ప్రణాళిక క్రింద మొత్తం పెట్టుబడి రూ. 10,200 కోట్లు పబ్లిక్ రంగంలో రూ. 6200 కోట్లూ, ప్రైవేటు రంగంలో రూ. 4000 కోట్లూను.

ద్వితీయ ప్రణాళికలో పెట్టుబడి కంటే యిది నూటికి దాదాపు 51 వంతులు ఎక్కువ.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికల మొత్తం పెట్టుబడికంటే తృతీయ ప్రణాళిక పెట్టుబడి కొద్దిగా ఎక్కువ. మొదటి ప్రణాళికలో పెట్టుబడి రూ. 3,360 కోట్లూ, రెండవ ప్రణాళికలో పెట్టుబడి రూ. 6,750 కోట్లూను.

1965-66 నాటికి జాతీయాదాయాన్ని సాలుకు దాదాపు రూ. 17 వేల కోట్లకు పెంచాలంటే, తృతీయ ప్రణాళికా కాలంలో సుమారు రూ. 10 వేల కోట్ల పెట్టుబడి వుండడం అవసరమని అంచనా వేయబడింది.

ద్వితీయ ప్రణాళికక్రింద జాతీయాదాయాన్ని సాలుకు 4 శాతం పెంచాలని తలపెడితే, తృతీయ ప్రణాళిక క్రింద దానిని 5 శాతం పెంచాలని తలపెట్టబడింది.

ప్రణాళికా పథకాలపై రెవిన్యూ కాతాక్రింద తృతీయ ప్రణాళికలో రూ. 1050 కోట్లు ఖర్చు పెడతారు. అది పెట్టుబడి అని చెప్పడానికి వీలు లేని ఖర్చు అన్నమాట. భవనాలూ, కర్మాగారాలూ సాధన సామగ్రులూ- యీ మొదలైన కనిపించే ఆస్తులను యేర్పరుచుకునేందుకు పెట్టే ఖర్చును పెట్టుబడి అంటారు.

ద్వితీయ ప్రణాళిక క్రింద అనుసరించిన పెట్టుబడి విధానమే తృతీయ ప్రణాళిక క్రింద కూడా కొనసాగించబడుతుంది. అయితే, వ్యవసాయం, పరిశ్రమలూ, విద్యుత్తు, కొన్ని రకాల సాంఘిక సేవా కార్యక్రమాలు-వీటిపై యితోధిక శ్రద్ధ వహించబడుతుంది.

వ్యవసాయం, నేద్యపు నీటి పారుదల సౌకర్యాల కల్పన, సమాజాభివృద్ధి, సహకారం-యీ రంగాలపై తృతీయ ప్రణాళిక క్రింద పబ్లిక్ రంగంలో మొత్తం ఖర్చులో దాదాపు 23 శాతం వినియోగిస్తారు. ద్వితీయ ప్రణాళిక క్రింద ఆ రంగాలపై ఖర్చు 21 శాతం కంటే కొద్దిగా హెచ్చు.

పబ్లిక్ రంగంలో మొత్తం ఖర్చులో దాదాపు 57 శాతం పెద్ద, చిన్న పరిశ్రమలపైనా, ఖనిజపరిశ్రమ, విద్యుత్తు, రవాణా, కమ్యూనికేషను సౌకర్యాల కల్పనకూ వినియోగిస్తారు. ద్వితీయ ప్రణాళికక్రింద యీ ఖర్చు 60శాతం.

తృతీయ ప్రణాళిక క్రింద మొత్తం ఖర్చులో సుమారు 17 శాతం సాంఘిక సేవా కార్యక్రమాలకు ద్వితీయ ప్రణాళిక క్రింద అది 18.7 శాతం. అయితే, సాంఘిక సేవా కార్యక్రమాలపై ద్వితీయ ప్రణాళికలోకన్న తృతీయ ప్రణాళికలో హెచ్చు సొమ్ము నెచ్చిస్తారు. ద్వితీయ ప్రణాళికలో అది రూ. 860 కోట్లు అయితే, తృతీయ ప్రణాళికలో రూ. 1250 కోట్లు.

తృతీయ ప్రణాళికలో ప్రతిపాదించిన కేటాయింపులు తాత్కాలికమైనవి.

ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఖర్చు పంపిణీ యీ క్రింది విధంగా వుంటుంది. కేంద్రం-రూ. 3600 కోట్లు గా స్థాలు-రూ. 3650 కోట్లు.

(3వ పేజీ రువాయి)

విద్యుచ్ఛక్తద్వారా వ్యవసాయం: ప్రభుత్వ అంగీకారం

ఆర్యా!

మా గోవర్ధనగిరి గ్రామంలో మంచి చీనీతోటలు మామిడి తోటలున్నవి. మరియు మా గ్రామ జనాభా 3500 లు మా గ్రామంలో సుమారు 100 బావులు వున్నవి. వీటికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసిన మా ఫిర్యాదుకు కావలసినంత ఆహారము పండించగలమని లోగా ఆంధ్ర ప్రభుత్వమునకు ది 23-2-60 న చీఫ్ ఇంజనీరు రాయలసీమ పవర్ సిస్టము వారికి తెలుపుకున్నాము దాని ఫలితంగా రాయలసీమ పవర్ సిస్టము వారినుండి వెంటనేవచ్చి విద్యుచ్ఛక్తి సరఫరా పథకము అమలుజరుపగలమని పంపిస్తారుగాని యింతవరకు ఏమియు జరుగలేదు యిందువల్ల మా గ్రామంలో వున్న 100 బావుల నీరు నిరుపయోగమగుచున్నది.

కనుక ఈనాటికైన మా విన్నపము ననుసరించి మా గోవర్ధనగిరి గ్రామానికి విద్యుచ్ఛక్తి పథకాన్ని తొందరలో మంజూరుచేసి కార్యరూపేణా అమలు పెట్టి మా గ్రామాభివృద్ధికి తోడ్పడవలయునని కోరుచున్నాను.

ఇట్లు

సి పుల్లయ్య

గోవర్ధనగిరి పంచాయతీ అధ్యక్షుడు

డోన్ తాలూకా.

అనంతారం గ్రామంలో కాంగ్రెస్ మహాసభ

గ్రామ కాంగ్రెసు భవన ప్రారంభోత్సవం

(స్వ. వి)

ఖమ్మం, జులై 19

కాంగ్రెసు ఆశయాలపట్ల, కార్యక్రమాలపట్ల తామందరూ అత్యంత శ్రద్ధాసక్తుల్ని కనబరుస్తూ ముందుకు వస్తున్న యీ శుభసమయం యెంతో ఆనందదాయకంగావున్నది. ఇలాంటి జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో హరిజనులు, వెనుకబడిన తరగతులకు చెందిన తాము పాల్గొనడం విశేషమనీ, ఏట్టి ఫలితాన్నాశించకుండా కాంగ్రెసు సంస్థను స్వంత కార్యాలయ గృహ నిర్మాణం జరపడం; అది మీ అందరి సామూహిక కృషితో జరగడం సంస్థపట్ల తమ అచంచల భక్తివిశ్వాసాలను వ్యక్తం చేస్తున్నదనీ, యిలాంటి కృషి యావదాంధ్ర ప్రదేశ్‌కుకూడా ప్రథమోదాహరణమనీ, ఇదేవిధంగా మీ గ్రామీణ ప్రతి అవసరమైన పనులలో కలిసికట్టుగా కృషి జరుపుతే తప్పకుండా ఆదర్శ గ్రామంగా భాసించగలదనీ ఇటీవల ఖమ్మం తాలూకా అనంతారం గ్రామములో గ్రామ కాంగ్రెసు కమిటీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా పేర్కొన్నారు.

గ్రామస్థుల కృషిని అభినందిస్తూ ఖమ్మం జిల్లాకాంగ్రెస్ సంఘం పక్షముగా యింకా జిల్లాపరిషత్ అధ్యక్షుని పక్షంగా సర్వదా తమ సహాయ సహకారాలు అవిచ్ఛిన్నంగా వుండగలవని అన్నారు.

కార్యాలయ ప్రారంభోత్సవానికి ముందు గ్రామంలో పెద్దయెత్తున ఊరేగింపు జరిపారు. అతిథులను ఊరేగింపుద్వారా కాంగ్రెసు కార్యాలయానికి చేర్చారు. కొణిజర్ల మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రవీంద్ర రెడ్డి నాయకులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. అనంతరెడ్డి కార్యకర్తలను పరిచయం చేశారు.

ఈసమావేశానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు.

రాజ్యసభసభ్యులు శ్రీకోటపున్నయ్య మాట్లాడుతూ "నేడు చాలా సుదినమనీ, నిర్మాణాత్మకమైన పనులలో ప్రజా సహకారం తప్పకవుండగలదని, యీ క్రియవల్ల అనుభవపూర్వకముగా వ్యక్తమవుతున్నద"ని అన్నారు.

వైరా మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాజానాగభూషణం కార్యకర్తల కృషినిగూర్చి వివరించారు.

శ్రీ సంపత్‌కుమార్ మధిర తాలూకా కాంగ్రెసు వైస్‌ప్రెసిడెంటు. గ్రామాలలో కార్యకర్తలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి సోదాహరణగా వివరించారు.

రైతుల సమస్యలను, వ్యవసాయాభివృద్ధికి కావలసిన ప్రభుత్వ సహాయం, రైతుల శ్రద్ధాసక్తులను గురించి తాలూకా కాంగ్రెసు కోశాధికారి శ్రీ పబ్బరాజు రుక్మాంగదరావు ప్రసంగించారు.

అనంతారం గ్రామస్తులు,హరిజనులు కలిసి శ్రమదానపూర్వకంగా గ్రామ కాంగ్రెసుకమిటీకి స్వంత కార్యాలయ భవనాన్ని నిర్మించారు. ఈ పని 15 రోజులలో పూర్తి అయింది.

కార్యదర్శి శ్రీ పాటి రంగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

జనగామకు ఆహార మంత్రి రాక

జనగామ, జులై 19

ఆహార శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇటీవల జనగామకు విచ్చేసి యుండిరి వారు వచ్చిన సందర్భములో జనగామ తాలూకా వెనుకబడిన తరగతుల సంఘమువారు మెమోరాండం దాఖలు చేసుకున్నారు. తమ సంఘ పక్షమున యీ దిగువ కోరికలు ఆ మెమోరాండంలో పొందుపరచబడినవి.

(1) యీ వెనుకబడిన బీద బహుజనులకు గ్రామ గ్రామంలో చౌకడిపోలను నెలకొల్పాలని కోరవైనది. (2) గ్రామాలలో ప్రభుత్వము భూములు బంజర్లు రాబండరాయిలు భూములు బీదవారికి పంచవలెనని కోరినారు. (3) బీద విద్యార్థులకు స్కాలర్ షిప్పులుఇస్తూ బడి ఫీసులు మాఫీ చేయించవలెననిరి(4) బ్యాంక్ పద్దు హోట్టలుకు ప్రభుత్వంనుండి గ్రాంటులు సహాయం చేయాలెనని కోరవైనది.

శారీరక, మానసిక లాఘవం

పెకింగ్‌లో ప్రదర్శన

పెకింగ్, జులై 18

పెకింగ్ ప్రజాభవనంలో చేరిన పదివేలమంది ప్రేక్షకులు యీమధ్య శారీరక, మానసిక లాఘవానికి సంబంధించిన కొన్ని అసాధారణ ప్రదర్శనలను చూచారు. రెండు వందల మంది కార్మికులు, పనులను చేసుకొనేటప్పుడు శారీరకంగానూ, మానసికంగానూ యెలాంటి చాతుర్యాన్ని చూపవచ్చునో ప్రేక్షకులకు చక్కగా ప్రదర్శించారు. వీరు దేశం అన్ని ప్రాంతాలనుండి వచ్చారు. వివిధ రకాల వృత్తులను చేసుకొంటున్నారు.

యాంత్రికీకరణ, స్వయం చలనీకరణ పద్ధతుల అమలు పెద్దపెట్టున కొనసాగుతున్న యీ సమయంలో చేతితో చేసే పనులలో కూడా "విప్లవాన్ని" తీసుకొని రావటం సాధ్యమేనని యీ ప్రదర్శనలు రుజువు చేస్తున్నాయి.

కియాంగ్సీ రాష్ట్రంలోని పింగ్ షియాంగ్‌కు చెందిన లు యిన్-హ్సియాంగ్ అనే ఒక పాపుగుమాస్తా గణకయంత్రాలు లేకపోయినప్పటికీ, మెదడును చక్కగా ఉపయోగించినట్లయితే నోటితోనే యెంతటి గుణకారాలనైనా చేయవచ్చునని ప్రదర్శించాడు. ప్రదర్శన సమయములో యెన్నో అంకెలున్న గుణకారాన్ని అతనికి యిచ్చారు. అతడు ఆ అంకెలను పైనుంచి కిందిపరకు ఒకసారి చూచి వాటిమొత్తం యెంతో చెప్పేశాడు. తీసివేతలు, హెచ్చవేతలు, భాగాకారాలను కూడా లు యిన్-హ్సియాంగ్ అతితేలికగా చేసివేశాడు. మరికొంతమంది కూడా యిటువంటి ప్రదర్శనలనే చేశారు.

1958 లో పెద్ద ముందడుగు ఉద్యమం ప్రారంభమయిన తర్వాత అనేకమంది క్యాషియర్లు బ్యాంకు నోట్లను వేగంగా లెక్కపెట్టే పద్ధతులను అలవర్చుకొన్నారు. నాన్కింగ్‌కు చెందిన ఒక యువతి గంటలోపల 40,000 నోట్లను లెక్కపెట్టిచూపింది. ఇతరులుకూడా బ్యాంకునోట్లను వేగముగా లెక్కపెట్టే యితర పద్ధతులను ప్రదర్శించారు. నోట్లను లెక్కపెట్టేందుకు వారిలో ఒకరు విద్యుచ్ఛక్తితో నడిచే ఒక యంత్రాన్ని కనిపెట్టారు. ఆ యంత్రం మూడు సెకెండ్లలో వంద నోట్లను లెక్కపెట్టింది.

చేపలను, మాంసాన్ని అమ్మేవారు కూడా తమ నేర్పును ప్రదర్శించారు. పెద్దపెద్ద చేపలలోంచీ, మాంసపు ముక్కలలోంచీ యెంత తూకం ముక్కలు కావాలంటే అంత తూకం ముక్కలను ఒకే పర్యాయంగా కోసి యిచ్చారు.

మెదడును, చేతులను ఉపయోగించి యెంతటి చాతుర్యాన్ని చూపవచ్చునో యీ ప్రదర్శనలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలకు రోజువస్తువులను అమ్మేవారు తమ పనులలో గొప్ప చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పూర్వపు సమాజంలో అధికారులు, పాలకవర్గాలు వారిని "అలగాజనం"గా పరిగణిస్తూ ఉండటం జరిగేది. కాని ప్రజలు మాత్రం వారి పనినిచూచి యెప్పుడు మెచ్చుకొంటూనే ఉండేవారు. ఆ ప్రజలు యీ నాడు అధికారంలో ఉండటంవల్ల "అలగాజనా"లనికి వారికి అర్హమైన గౌరవాన్ని యిస్తున్నారు.

ఈ ప్రదర్శనలను చూచిన వారిలో ఉపప్రధాని లి హ్సియిన్ - నియిన్ ఉన్నారు. చేతితో పనులు చేయటం తప్పనిచోట్ల యెక్కువ చాతుర్యాన్ని చూపుతూ ప్రజలకు ఇంకా యెక్కువగా సేవ చేయవలసినదిగా ఆయన ఆ సమావేశానికి వచ్చిన ప్రతినిధులను కోరారు. పరిశ్రమలలోనూ, వ్యవసాయంలోనూ కొత్త సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టటానికి తీవ్రంగా కృషిచేయుమనికూడాఆయన కోరారు.

పిడిచేడు గ్రామములో అరవ తరగతి ప్రారంభం

గన్నేలు, జులై 19

ప్రాథమిక పాఠశాల పిడిచేడు (తా॥ గజవెల్లి జి॥ మెదకు) గ్రామములో ఈ సంవత్సరమున అరవ తరగతి ఏర్పాటైనది. దీనికొరకు విద్యా కమిటి ప్రెసిడెంటు శ్రీ జి. మాధవ రావు, విద్యా కమిటీ సెక్రటరీ శ్రీ రాజిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ కె. యెల్లారెడ్డి గ్రామ పెద్దలు, తదితర ప్రజల సహాయమున వేయిరూపాయలు చందావసూలు చేయబడి అరవ తరగతి కొరకు కృషి చేసిరి.

ప్రస్తుతము 100 రూపాయలు నిండనందున పై ముగ్గురు వారి సొంత ధనమునిచ్చి అవసరమును భర్తీ చేసినారు.

నెల్లూరు జిల్లా అస్పృశ్యతా నివారణ ప్రచారకుల సభ

నెల్లూరు, జులై 19

నెల్లూరు జిల్లా అస్పృశ్యతా నివారణ ప్రచారకుల సభ యిటీవల నెల్లూరులో శ్రీ ఏనుగు పట్టాభి రామిరెడ్డి భవనంలో ఆంధ్రప్రదేశ్ హరిజన సేవా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూటుకూరు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ వడియార్, సాయప్ప శ్రీ బి. పి. నరసింహం శ్రీ పి. రామమూర్తి శ్రీ యిస్కా చెంచయ్య మున్నగు ప్రముఖ సంఘ సేవకులంతా పాల్గొన్నారు.

మొదటి హరిజన సేవక సంఘ అధ్వర్యమున శ్రీహరికోట దీవులలో జరుగుచున్న హరిజనోద్ధరణ, అస్పృశ్యతా నివారణ ప్రచారమును గురించి చర్చించబడినది. జిల్లాలో సత్వర అస్పృశ్యతా నివారణగురించి పలువురు ప్రచారకులు తమ తమ అభిప్రాయములు వెలిబుచ్చిరి.

యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను:

(1) శ్రీ హరికోట దీవుల అభివృద్ధికై ప్రభుత్వం వినియోగించుటకు నిర్ణయించుకున్న 6 లక్షల రూపాయలలో హరిజనాభ్యుదయమునకు తగినంత డబ్బు కేటాయించబడలేదని ఈ సభవారు అభిప్రాయపడుచు ఇందు గురించి ప్రభుత్వం వద్దకు జిల్లా సంఘ అధ్వర్యమున ఒక రాయబారము పంపుటకు తీర్మానించడమైనది.

(2) జిల్లా పరిషత్తులు ఏర్పడిన తరువాత హరిజనాభ్యుదయమునకై పక్షపాత రహితంగా పనిచేయుచున్న జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసులను కమిటీలను ప్రభుత్వము రద్దుచేయుట వల్ల ఈ సభవారు తీవ్రమైన ఆందోళనను వెల్లడిచేయుచు హరిజనాభ్యుదయమునకు సత్వర అస్పృశ్యతా నివారణకు అధికారములన్నీ ప్రత్యేక హరిజన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకే ఇచ్చుటకునూ, ప్రస్తుతం ఏర్పాటు కాబడిన జిల్లా పరిషత్తు బ్లాక్ సమితులలో హరిజన్ సేవక్ సంఘమునకు ప్రాతినిధ్యము యిచ్చుటకు ప్రభుత్వమును కోరుచు తీర్మానించడమైనది.

(3) ఆంధ్రప్రదేశ్ హరిజన్ సేవక్ సంఘం తరఫున పనిచేయుచున్న ప్రచారకులందరినీ ఆయా జిల్లా పరిషత్తు, బ్లాక్ సమితులలో కోఆప్టు సభ్యులుగా చేర్చుకొనుటకు తగిన జి. ఓ. ను చేయుటకై ప్రభుత్వమును కోరుచూ తీర్మానించడమైనది.

శ్రీ జొన్నవిత్తుల రాధాకృష్ణమూర్తి సన్మానం

విజయవాడ, జులై 19

శ్రీయుతులు జిల్లేపల్లి భాస్కరరావు దిగవల్లి శేషగిరిరావు, అయ్యంకి తాండవ కృష్ణ, కంభంపాటి అక్కాజీ రావు ఇలా వ్రాస్తున్నారు.

"సంగీతరత్న, జొన్నవిత్తుల రాధాకృష్ణమూర్తి హిందూస్థాన సంగీతములో అపారమైన కృషిచేసి అఖిల భారత ప్రఖ్యాతి గాంచినారు. విజయవాడ వాస్తవ్యులై ఆంధ్రులయ్యు వుత్తర హిందూస్థానమున ఒక దశాబ్దికి పైగా గురుకుల వాసముచేసి సశాస్త్రీయమైన హిందూస్థానీ సంగీత పద్ధతిని నిర్విరామ కృషిచేసి విద్యను సాధించినారు. వీరి హిందూస్థానీ సంగీత విద్యా గురువులు గ్వాలియర్ సంగీత సాంప్రదాయమునకు చెందిన గాయనాచార్య శ్రీ యస్. యల్. గుణే (గ్వాలియర్ మాధవ సంగీత కళాశాల ఉపాధ్యాయులు) గురుశుశ్రూషానంతరల శ్రీ మూర్తి గ్వాలియర్ భాత్‌ఖండే విశ్వవిద్యాలయ శాఖయగు మాధవ సంగీత కళాశాలలో సంగీతరత్న యను డిగ్రీ పొందిరి. అంతేగాక ఢిల్లీ, అలహాబాద్, నాగపూర్, హైదరాబాద్, బెంగుళూరు, మైసూరు, మద్రాసు, విజయవాడ, రేడియోస్టేషన్‌లలో అనేకమార్లు శ్రోతల రంజింపచేయుటచే పదిహేను సంవత్సరముల నుండి అఖిలభారతమునందంతటను ప్రఖ్యాతి గాంచిరి.

వీరి సన్మానార్థం మేము తలపెట్టిన ద్రవ్య బహూకరణ కార్యక్రమములకు పండితులు, గాన కళా ప్రియులు, విశారదులు, పోషకులు, విజ్ఞులు తగు రీతిని ప్రోత్సహించి కార్యక్రమమును విజయవంతము చేయ ప్రార్థించుచున్నాము. 7-8-1960 ఆదివారం, సాయంత్ర గం. 6.30 లకు విజయవాడ దివ్య జ్ఞాన సమాజ మందిరములో జొన్నవిత్తుల రాధాకృష్ణమూర్తి అండ్ పార్టీవారిచే హిందూస్థానీ సంగీత కచ్చేరి జరుగును.

మనస్తత్వ శాస్త్రం-పందులు

రష్యన్ విజ్ఞాన శాస్త్రవేత్త "కండిషన్డు రిఫ్లెక్సెస్"ను గురించి చేసిన సిద్ధాంతం చైనా దేశపు ఒక పందుల కాపరికి సహాయకారి అవుతుందని యెవరనుకొని ఉంటారు? కాని అలా జరిగింది. ఆ పందుల కాపరి పావ్‌లోవ్ సిద్ధాంతాన్ని చదివిన తర్వాత దానిని తన వృత్తిలో అన్వయింపజేశాడు. ఒక గంటనుపెట్టి, ఆ గంట సంజ్ఞలననుసరించి పందులు ఆహారాన్ని తినటం, నిద్రపోవటం మొదలైన పనులను చేసేట్లు శిక్షణ యిచ్చాడు. ఈ పద్ధతి ననుసరించటం వల్ల ఆతడు పూర్వంకంటే ఐదు రెట్లు ఎక్కువ పందులను పోషించగలుగుతున్నాడు. పూర్వం పందుల వెంట పడి వాటిని తోలు కొంటూ తిరగవలసి వచ్చేది, ఇప్పుడు గంటకొట్టినంత మాత్రంతో అవి, ఆతడు యే పనిని ఉద్దేశిస్తే ఆ పనిని చేస్తున్నాయి. అందువల్ల ఆతడు ఒక కార్యక్రమం ప్రకారం పనిచేయటానికీ, పందుల పట్ల మునుపటికంటే యెక్కువ శ్రద్ధను చూపటానికీ వీలవుతున్నది. అంతేగాక ఆ పందులు మామూలు పందులకంటే యెక్కువగా బలుస్తున్నాయి. వాటికి జబ్బులు కూడా యెక్కువగా రావటంలేదు.

కనీ వినీ యెరుగని మార్పులు

ఈనాడు చైనాలో కొత్త సాంకేతిక పద్ధతులను రూపొందించటం ఒక మహా ఉద్యమంగా కొనసాగుతున్నది. పెకింగ్‌లోని రోడ్డను తుడిచేవాళ్లు కూడా కొత్త పద్ధతులను అనుసరి

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం జులై 21

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని (విజయవాడనుండి 8లే) 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్క్ ట్యూన్స్ 8-35 హిందూస్థానీ సంగీత పరిచయము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండిరిలే), 1-50 తె-వా, 2-00 నూర్జహాన్ బేగమ్: తుమ్రి 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి 8లే) 4-15 ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 భజన్ 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష, వి. వి. రమణరావు 7-45 మద్రాస్ వలె 8-30 (ఢిల్లీ నుండి 8లే) 8-45 విరామ సంగీతం 8-45 నూర్జహాన్ బేగమ్: తుమ్రి 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కువాసా నాటిక, నంగమాతృక: ప్రేమేంద్ర మిత్ర 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె 1-00 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 టి. కౌడయ్య: వయొలిన్ 2-20 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 2-50 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం. వా, 9-15 లలిత సంగీత్ కె. లలిత 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం, 6-40 భక్తి రంజని సూర్య స్తోత్రం 7-00 తె-వా, 7-15 ఎ. వెంకయ్య: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 ఎ. వెంకయ్య నాదస్వరం 1-30 రేడియో కళాశాల 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వయొలిన్ నిలయ విద్వాంసుడు 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ వలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండిరిలే) 8-40 లలిత సంగీతం 9-00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 జాతీయ నాటక కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

—...

ఖాదీ- గ్రామపరిశ్రమసదస్సు

హైద్రాబాదు, జులై 19

ఆగస్టు 2, 3 తారీఖులలో ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డులు హైద్రాబాదులో సమావేశ మవుతాయి. ఈ సమావేశంలో మాజీ కాంగ్రెసుఅధ్యక్షుడుశ్రీఢేబర్, బోర్డుప్రెసిడెంటు శ్రీ వి. ఎల్. మెహతా, మెంబరు సెక్రెటరీ శ్రీ కపాడియా ప్రభృతులు పాల్గొంటారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పరిశ్రమల బోర్డు వీరికి తగిన వసతి ఏర్పాట్లుచేసి ఆతిథ్యంయిస్తుంది. ఈ ఆతిథ్యంలో 60 మంది సభ్యులూ తదితరులూ పాల్గొంటారు.

ఖమ్మంలో ప్రణాళికా వారోత్సవం

ఖమ్మం, జులై 19

జిల్లా పరిషత్ అధ్వర్యాన ప్రణాళికా వారోత్సవం యిక్కడ దిగ్విజయంగా జరిగింది. ఉదయం యేడు గంటలకు యీ సందర్భంగా ప్రభాత ఫేరీ జరిగి అధికార, అనధికార ప్రముఖులూ పౌరులతో ఒక పెద్ద ఊరేగింపు జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి ఉత్సవాలు యేర్పాటు చేసిన స్థానిక వర్తక సంఘ భవనంవరకూ నడిచింది. అక్కడ శ్రీ జలగం వెంగళరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రణాళికావారోత్సవకార్యక్రమాన్ని జిల్లాకలెక్టరు శ్రీ జయసింహా ప్రారంభించారు. ప్రణాళికాకార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరాన్ని ఉపన్యాసకులు శ్రీయుతులు కె. వెంగళరావు, జి. పి. ఛైయిర్మన్ తదితర ప్రముఖులు ప్రసంగిస్తూ ఇప్పటివరకూ దేశంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

సాయంత్రం ప్రణాళికా కార్యక్రమంలో అధికార వికేంద్రీకరణ పథకం గురించి ఒక గోష్ఠి నిర్వహించబడింది స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యం. వి సుబ్బరాజుఅధ్యక్షతన మరునాడు ఒక బహిరంగ సభ జరిగింది.

ఈ సందర్భంగా ప్రణాళికా కార్యక్రమాలు వివరించే ప్రదర్శనలూ తదితర వైజ్ఞానికకార్యక్రమాలు జరిగినవి.

పునర్జన్మ, నేతిబీరకాయ, బడి పంతులు నాటక కార్యక్రమాలలో పాల్గొని అతి సమర్థవంతంగా తమ పాత్రని నిర్వహించినందుకు స్థానిక పరిశుభ్రోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ శ్యామలరావుకు ప్రథమ బహుమతి ప్రసాదించ బడింది వీరు లోగడ రాష్ట్రస్థాయిపోటీలలోకూడా వీరు యెన్నో ప్రథమ బహుమతులు పొంది వున్నారు.

ఖమ్మం జిల్లా రచయితల సంఘం కూడా శ్రీ శ్యామలరావు నట నాట్యైదుప్యాన్ని అభినందిస్తూ ఉత్తమనటక బహుమతిని అందజేసింది.

—

విజయవాడలో రోటరీ గవర్నరు

విజయవాడ, జులై 19

"రోజుకు లభ్యమైన 86,400 సెకండ్ల కాలాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ఎల్లప్పుడూ మానవసేవకు సిద్ధంగా వుండవలసిందిగా "రోటరీక్లబ్ 315 వ జిల్లా గవర్నరు శ్రీ డి. ఎమ్. దేశాయి 16 వ తేదీ సాయంత్రము తన గౌరవార్థం శ్రీ రామమోహన గ్రంథాలయం హాలులో జరిగిన విందు సభలో ప్రసంగిస్తూ అన్నారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ మండవాక సత్యనారాయణ స్వాగతం చెప్పారు. తర్వాత క్లబ్ సభ్యులుగా చేరిన శ్రీయుతులు వి. సీతాపతిరావు, కె. సూర్యనారాయణ, శ్రీరామ్ వెంకటసుబ్బారావు జి. కె. ఆర్. విఠల్, కడాంబి వేణుగోపాలరావుగార్లను క్లబ్ కార్యదర్శి డాక్టర్ కల్లూరి శ్రీ రామ మూర్తి గవర్నర్‌కు పరిచయం చేశారు.

రోటరీ గవర్నరు సూతనసభ్యులకు రోటరీ ఆదర్శాలను పాటించవల్సిందిగా సలహాఇచ్చిఅభినందించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ చింతాసర్వారావు రోటరీగవర్నరును పరిచయం చేశారు.

శ్రీ పి. వీరన్న 5 రూపాయల ఫైజు బాండును రోటరీ గవర్నరుకు సమర్పించారు.

వెల్‌కం హోటల్సు యజమాని శ్రీ పి. మాధవరావు క్లబ్‌కు సమర్పించిన ఒక కుట్టు మిషన్‌ను స్థానిక మాంటెసోరీ స్కూలుకు క్లబ్ వారువిరాళంగా ఇచ్చారు. స్కూలు ప్రిన్సిపాలు శ్రీమతి వి. కోటేశ్వరమ్మ, స్కూలు యజమాన్యకమిటీసభ్యురాలు డాక్టరుఅచ్చమాంబ ఈ బహుమతిని కృతజ్ఞతతో స్వీకరించారు.

శ్రీ ఆర్. వి. రాఘవరావు అభినందనలు తెల్పారు. తర్వాత విందు జరిగింది.

—

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, జూలై 19

బంగారం	180-8-0
ఆర్నోక్ చిఫ్	180-12-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	218-0-0
చిల్లర తు॥ 1 కి	2-3-6

11 వ సంయుక్త వారము

జగపతి పిక్చర్స్ వారి

అన్నపూర్ణ

తా॥ జమున, జగ్గయ్య, రేలంగి, గిరిజ.

చిత్రా — జి. ఆర్. టాకీస్

సికింద్రాబాదు. — హన్మకొండ

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

గుమాస్తాలకు కనీస వేతనాలు ప్రావిడెంటు ఫండు

ఖమ్మం, జులై 19

ఖమ్మంమెట్టు గుమాస్తాల సంఘ అధ్యక్షులు శ్రీఆర్. మదన్ మోహన్ యీ విధముగా తెలియ జేస్తున్నారు:

హైద్రాబాద్ షాప్సు ఎండు ఎస్టాబ్లిష్‌మెంటు ఆక్టు అమలులోకి వచ్చినది మొదలుకొని హైద్రాబాదు రాష్ట్రములో పనిచేయు వర్తక గుమాస్తాలు చాలామందికి కొన్ని సౌకర్యములు కలిగినమాటవాస్తవమే ఈచట్టము యిప్పటికి కొన్ని పట్టణముల యందు మాత్రమే అమలుజరుప బడుచున్నది. తోటిగుమాస్తాలు పొందుచున్న అన్ని సౌకర్యములు తమకుగూడా కలుగవలయునని ప్రతిపల్లెలో పట్టణములో పనిచేయు గుమాస్తాలు వాంఛించుట సహజము. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయమును గమనించి అన్నిజిల్లాలలోనుతాలూకా గ్రామాలలోను యీ షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టము అమలులో పెట్టాలె గుమాస్తాలకు కనీస వేతనములు నిర్ణయించబడక పోవుటవలన యెంతో మంది దయాదాక్షిణ్యములపైఆధారపడి, చాలీచాలని భృతితో పనిచేయుటయు; వేతనము పెంచుటకయి కోరినప్పుడు తొలగుగయికొనిపోవచ్చునని నిర్మొగమాటంగా చెప్పుటయు గుమాస్తాల ఆర్థిక సౌష్టవమునకు నిరోధము కలిగించుటయేగాక యితరుల వద్ద హెచ్చువేతనముపై వెళ్ళదలచినచో చట్టప్రకారము తాను పొందవలసిన గ్రాట్యుటీ (సంవత్సరమునకు 15 దినముల జీతము) వదులుకోవలసి వచ్చుటయు సంభవించుచున్నది. దానివల్ల గుమాస్తాలకు తగినలాభము లేకపోగా యెంతో అసౌకర్యము కలుగుచున్నది కావున ప్రభుత్వము ఈ చట్టమును సవరించవలెనని కోరుచున్నాను.

గుమస్తాలకుయిచ్చుగ్రాట్యూయిటీ యేసంవత్సరముది ఆసంవత్సరమే యిచ్చివేయునట్లు చట్టమున పొందుపర్చవలెననికొందరుమిత్రులుసూచించుచున్నారు. అట్లుగాక యీగ్రాట్యూయిటికి బదులు ప్రావిడెంటుఫండు అమలుపర్చినచో గుమస్తాలకు యజమానులకు చాలా వుపయోగమని తెలియజేస్తూ శ్రీ మదన్ మోహన్ గారుయీవిధంగా వివరించుతున్నారు:

నెలకు రు 100 సంపాదించుకొనుగుమస్తా 100కు రు. 6 25 న. పై. తనజీతమునుండియు రు. 6.25 న. పై. యజమానినుండియు ప్రావిడెంటు ఫండుగా వసూలుచేసి నిర్బంధముగా బ్యాంకునందుంచి వుద్యోగవిరమణ కాలమున పొందునట్లు యేర్పాటు చేసినచో ఆగుమాస్తా కుటుంబమునకు యెంతోసహాయకారియగును. యజమానియిచ్చుమొత్తము, గ్రాట్యూయిటీకన్న కొంచెము హెచ్చు కనుపించినను దీనివల్ల గుమస్తాలకు యజమానులపై ప్రేమ హెచ్చుటయు, హెచ్చు బాధ్యతతోపనులు సక్రమముగా నిర్వహించుకొనుటయు జరుగును. కావున ప్రభుత్వమువారు యీవిషయములో శ్రద్ధవహించి తగినంతత్వరలో యీ ప్రావిడెంటుఫండు విధానమును చట్టరూపము చేయవలయుననీ, శాసన సభ్యులు, మంత్రివర్యులు, ప్రజానాయకులు గుమస్తాలఇక్కట్లను తొలగించి చట్టము సంపూర్ణ అవకాశములు కలిగించునదిగాచేయుటకు(సవరించుటకు) సంపూర్తిగా తోడ్పడవలసినది అని అభ్యర్థించుచున్నారు.

—

మచిలీ పట్నంలో ప్రణాళికా సప్తాహం

విజయవాడ, జూలై 19

మచిలీ పట్టణంలో ప్రణాళికా సప్తాహ సందర్భంగా 10-7-60 తేదీ నుంచి 16-7-60 వరకూ స్కూల్స్ - కాలేజీ డే కూడా నిర్వహింప బడింది.

మాధ్యమిక పాఠశాల బాలురూ, ఉన్నత పాఠశాల బాలురూ, కలిసి కవాతు ప్రదర్శనలు జరిపారు. దాదాపు 2000విద్యార్థులకుమిఠాయి పంచబడింది. నగర క్రీడా మందిర ప్రాంగణములో యీ కవాతులు జరిగాయి. నగర పాలికా భవనం పంచవర్ష ప్రణాళికా విజయం సూచిస్తూ వివిధ ఛాయాచిత్రాలతోను, బొమ్మలతోనూ, పథములతోనూ ఆకర్షణీయముగా అలంకరించబడింది. మచిలీ బందరు జాతీయ కళాశాలా ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. శివకన్నయ్య అధ్యక్షతలో సాయంత్రం టౌన్ హాలులో మీటింగ్ జరిగింది.

కృష్ణాజిల్లా పరిషదధ్యక్షులు శ్రీ వి. రామలింగస్వామి ప్రణాళికా సప్తాహ ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు.

తర్వాతహిందూకాలేజి లెక్చరర్ శ్రీ జి.వి. జోగారావు పంచవర్షప్రణాళికల ఉద్దేశ్యం వివరించారు. ప్రతిగ్రామంలో పాఠశాల, "పంచాయత్", కోపరేటివ్ సొసైటీలను స్థాపించి ప్రజల జీవన స్థాయిని పెంపొందించటం యీప్రణాళికల ఉద్దేశ్యంఅన్నారు. (ఎ ఎన్ ఎస్)

తోళ్ళపరిశ్రమ అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వంచే కమిటీ నియామకం

హైద్రాబాద్, జులై 19

డాక్టర్ వై. నాయుడమ్మ, డైరెక్టర్ సెంట్రల్ లెదర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షతన ఆంధ్ర ప్రభుత్వము 28 మంది సభ్యులతో కూడిన ఒక అధికార సంఘాన్ని నియమించింది. రాష్ట్రంలోని తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి కావలసిన సలహాలతో ఒక రిపోర్టును ప్రభుత్వానికి ఈసంఘం సమర్పిస్తుంది.

ఈసంఘపు సమావేశాలు తిరుపతి, విజయనగరం, ఏలూరులలో జరుగుతవి. తుది సమావేశం జులై 21నుండి 23 వరకు మద్రాసులో జరుగుతుంది. ఈ సమావేశాలకి హాజరవడానికి రాష్ట్ర అటవీ పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జులై 20న వెళ్లుతారు.

ఈ కమిటీ తన రిపోర్టును తయారు చేసేముందు మద్రాసు పరిసరములలోని కొన్ని ముఖ్యమైన తోళ్ళ పరిశ్రమ ప్రాంతాలను సందర్శిస్తుంది.

—

గ్వాటిమాలాలో చేతి బాంబు ప్రేలుడు

ఒకని మృతి, 15 మందికి గాయాలు

గ్వాటిమాలా సిటీ, జులై 19

గ్వాటిమాలా నగరంలోని ఒక థియేటర్ బాల్కనీనుండి విడిచిపుచ్చబడిన ఒక చేతిబాంబువల్ల ఒకరు చనిపోయారు, మరో 15 గురు గాయపడ్డారు.

ఇది విప్లవకారుల విధ్వంస చర్యగా భావించబడుతున్నది.

క్యూబాకు రష్యా హామీ

అవసరమైన సహాయాన్ని ఇస్తుందని

న్యూయార్క్, జులై 19

క్యూబాకు అవసరమైన సహాయాన్ని చేయగలనన్న విశ్వాసాన్ని రష్యా కలిగి ఉన్నదని టాస్ వార్తా సంస్థ ప్రకటించినది.

యు॥ఎస్॥ఎస్॥ఆర్ పై క్యూబా చేసిన ఆరోపణను భద్రతా సమితి విచారింప బూనుకున్న తరుణంలో టాస్ వార్తాసంస్థ ఒక ప్రకటనను చేస్తూ మరో సిద్ధాంతాన్ని తిరిగి లేవదీయరాదని లేనిచో గోబెమాలాలో కలిగినట్టి సంఘటనలు పునరావృత్తం కాగలవని హెచ్చరించినది. క్యూబా స్వాతంత్ర్యం దాని హక్కులు రక్షణకు ఒక సోవియట్ యూనియనేకాక ఇతర శాంతికాముక దేశాలు గూడా తోడ్పడగలవని రష్యా హామీ ఇచ్చినది.

—...

ప్రొఫెసర్ ఎమ్. ఎస్. థాకర్

కామన్‌వెల్తు సైంటిఫిక్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నిక

లండన్, జులై 19

కామన్‌వెల్తు సైంటిఫిక్ కమిటీకి 1961 జులై నుండి ప్రొఫెసర్ ఎమ్. ఎస్. థాకర్ (ఇండియా) అధ్యక్షులుగా ఉంటారు ఈ కమిటీ తన వచ్చే సమావేశాన్ని భారత దేశంలో జరుపుకొనగలదు. ఇది 1962 ఆఖరులోనో లేక 1963 తొలి భాగంలోనో జరుగుతుంది.

—

బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుదల

దిబ్రూగర్, జులై 19

బ్రహ్మపుత్రానది నీటిమట్టం ప్రమాద సూచికను దాటినది. గత 24 గంటలలో ఒక అడుగు 8 అంగుళాలు పెరుగడమేకాక క్రమంగా నీటిమట్టం హెచ్చుతున్నది.

కైలాస మానస సరోవరాల యాత్ర

భారతీయ యాత్రికుల బృందాలు

ఆల్మోరా, జులై 19

పశ్చిమ టిబెట్ లోని కైలాస మానస సరోవరాలకు వెళ్ళగోరు భారతీయ యాత్రికుల బృందం ఇక్కడి నుండి 56 మైళ్ళ దూరంలోగల భానేశ్వర్‌కు చేరుకున్నది. భానేశ్వర్‌కు 14 మైళ్ళ దూరంలోగల కఫ్‌కోట్ వద్దగల మరో ఐదుగురు భారతీయ యాత్రికులతో కలసి వీరు తమ యాత్రను కొనసాగించగలరు. 16750 అడుగుల ఎత్తునగల లిపులేఖ్ కనుమ గుండా మానస సరోవర కైలాసములకు వెళ్లి ఒక యాత్రికుడు తిరిగి వచ్చినటుల ఇప్పుడే సమాచారమందినది.

—

మాస్కో బెల్జియంలచే రాయబారుల ఉపసంహరణ

బ్రసెల్స్, జులై 19

బెల్జియంలోని సోవియట్ రాయబారి ఉపసంహరించుకోబడినాడని బెల్జియం రేడియో ప్రకటించినది.

కాంగోలో బెల్జియం దురాక్రమణను సోవియట్ ప్రభుత్వం ఖండించిన మీదట బెల్జియం మాస్కోలోని తన రాయబారి ఉపసంహరించుకున్నది

—

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జులై 19

(వల్లా ఒక్కంటికి 120 శేర్లు)

నానకరాంలు	68-0-0 72-0-0
గర్కలు	58-0-0 61-0-0
పాలకుర్కులు	63-0-0 67-0-0
24 నంబర్లు	74-0-0 75-8-0
బంగారుతీగెలు	73-8-0 75-0-0
గుజ్జులు	67-0-0 70-0-0
గొట్టెబియ్యం	55-0-0 56-0-0
కుసుమబియ్యం	66-0-0 67-0-0
దొడ్డు బియ్యం	61-0-0 63-8-0
సెంబర్లు సా॥	64-0-0 66-8-0
సాంబర్లు పా॥	
కొత్తసాంబర్లు	74-8-0 79-8-0
నూకలు	41-0-0 49-0-0
వరంగల్ పాం. పా॥	
బన్సిగోధుమలు	75-0-0 8 -0-0
కుస్మలు	63-0-0 67-0-0
కందులుపెద్దవి కొ॥	53-8-0 56 0-0
కందులుచిన్నవి కొ॥	47-8-0 50-0-0
మినుములు	55-0-0 57-4-0
పెసగలు	49-12-0 50-8-0
శెల్లం	56-0-0 64-0-0
పెసళ్ళు కొ॥	50-0-0 55-0-0
తెల్లశొన్నలు	50-0-0 53-0-0
పచ్చ శొన్నలు	46-8-0 47-8-0
మిరపకాయలు	230-0-0 28 -0-0
పసుపు	127-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-0-0 14-0-0
చింతపండు కొ॥	80-0-0 110-0-0
నల్లవులవలు	39-12-0 40-0-0
తెల్లనువ్వులు	133-0-0 145-0-0
నర్దలు	45-0-0 46-8-0
పెద్ద కందిపప్పు	75-0-0 78-0-0
చిన్న కందిపప్పు	68-0-0 70-0-0
సెనగపప్పు	61-8-0 62-0-0
పెసరపప్పు	72-0-0 75-0-0
మినుప పప్పు	75-0-0 77-0-0
ఆముదాలు	78-0-0 78-8-0
లంకపిండి	51-0-0 54-0-0
ఇలాతికాయ చి॥	70-0-0 75-0-0
యెర్రనువ్వులు	117-0-0 122-0-0
యెర్రబొబ్బర్లు	52-0-0 53-12-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	8-0-0 9-8-0
యెల్లిగడ్డ	4-0-0 6-8-0
వల్కునూనె	21-12-0 22-0-0
ఆలుగడ్డ	4-4-0 4-8-0
(16 శేర్ల మణుగు)	
ధనియాలు	20-12-0 22-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంప వచ్చును; తెప్పించు కోవచ్చును.

విద్యపై ప్రభుత్వ కంట్రోలుఉండరాదు

ఆచార్యవినోబాభావేఅభిప్రాయం

ఉజ్జైనీ, జులై 19

ప్రభుత్వ కంట్రోలులో విద్య ఉండగూడదని ఆదేశంగా ఉండే పక్షములో ప్రభుత్వాన్ని నిర్వహించేవారు తమ అభిప్రాయాలకు అనుకూలంగా విద్యావిధానాన్ని మార్చగలరని ఆచార్య వినోబాభావే అన్నారు. ఇక్కడ విద్యార్థులసమావేశంలోప్రసంగిస్తూ మధ్యభారతంలోని ఒక రాష్ట్రంలో కమ్యూనిస్టులు అధికారం చేపట్టినప్పుడు తమ భావాలను అక్కడివిద్యావిధానంలో ప్రవేశపెట్ట ప్రయత్నించారని ఇతర రాష్ట్రాలలో పరిస్థితి అంతేనని అన్నారు ఒక్క కమ్యూనిస్టులే కాదు ఏపార్టీవారుఅధికారంలోఉన్నా వారు అంతే చేస్తారని ఆచార్య వినోబాభావే సెలవిచ్చారు.

22-7-60 (శుక్ర) సా॥ 3-00 నుండి గొప్ప విడుదల

మ్యూనీ పిక్చర్స్

పిల్లలు తెచ్చిన చల్లనిరాజ్యం (తెలుగు)

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు. (కట్టబ్రహ్మన ఖ్యాతి)

రాజేశ్వర్ — రహత్ మహల్

సికింద్రాబాదు. — హైద్రాబాదు.

మరియు లక్ష్మి - వరంగల్.

(Trupix) —కర్నాటక విడుదల.

22-7-60 (శుక్ర) సా॥ 2-30 గం॥ విడుదల

లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు కోయుట

హనుమంతుడు శబరిని కలిసి రామనామము జపించుట

కబంధుని మాయా బంధములనుండి శబరి బయటపడుట

మారీచవధ, రావణుడు సీతను అపహరించుట

రామ లక్ష్మణులు శబరి దగ్గరికి వచ్చి ముక్తిని ప్రసాదించుట

గోదావరి నది ఉపనది అయిన శబరి చరిత్ర.

సుఖీభవ వారి

భక్త శబరి

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి

పి. ఆర్. నాయుడు

తా: పండరీబాయ్, రాగిణి, రమాదేవి, లక్ష్మీకిరణం, మీనాకుమారి, ఎ. వి. సుబ్బారావు, నాగయ్య, హార్‌నాథ్, చదలవాడ, పద్మనాభం, అల్లురామలింగం, కీ॥ ఆర్. నాగేశ్వర్రావు.

దర్శకత్వం: చిత్రపునారాయణమూర్తి. — సంగీతం: పెండ్యాల.

కమల్ — ప్యారడైజ్

హైద్రాబాద్ — సికింద్రాబాద్

నేటినుండి హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ రెండవ ప్లాను గలదు.

కాంప్లిమెంటరీలు చెల్లనివి

మరియు రామా - వరంగల్.

(Trupix) —సుందర్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

ద్వితీయ ప్రణాళిక ఆఖరిఏటి ఖర్చు

రు. 44 కోట్లనుండి రు.47కోట్లకు పెంచాలని ప్రభుత్వం సంకల్పించినదని మంత్రి వివరణ

హైద్రాబాద్, జులై 19

నిన్న "ప్రణాళికాసప్తాహం" ముగింపుచేసేసందర్భంలోబర్కత్‌పురా ఆంధ్రయువతీ మండలి హాలులో స్నానింగ్, సమాచారశాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగించుతూఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంప్రస్తుతం జరుగుతున్న సంవత్సరానికి రూ. 47 కోట్లు వివిధరంగాల్లో అభివృద్ధిపథకాలక్రింద ఖర్చుచేయటానికి నిశ్చయించిందన్నారు.

(రూ. 44 కోట్లనే ఖర్చుచేయాలని లోగడ నిర్ణయించబడింది.)

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతవహించారు.

రేపు రాబోయే భావిప్రజాభ్యుదయానికే యీప్రణాళికలు ఉద్దేశించబడినవి. ఈప్రణాళికల ఆంతర్యం తెలుసుకొని ప్రజలు ప్రభుత్వంతో ఏకీభవించి ప్రణాళికా విజయానికి తోడ్పడ్డనాడేజాతిసర్వవిధాలా ఉన్నతి చెందుతుంది. ఉత్సవాలు జరుపుకుంటూ మిగతా సంగతి విస్మరించకూడదు. ప్రజలు శ్రద్ధాసక్తులతో యీపనిని ఆసాంతం నిర్వహించాలని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఈసందర్భంలోముఖ్యమంత్రిప్రణాళికా సప్తాహప్రదర్శనలను జయప్రదంగా నిర్వహించిన శ్రీ నరేంద్రలూథర్ (సమాచారశాఖ డైరెక్టర్) వారి సిబ్బందిని అభినందించారు. ఈ ఉత్సవం ప్రజాహృదయంలో గాఢంగా నాటుకొని పోయిందనిముఖ్యమంత్రివక్కాణించారు. నేటివరకూమనరాష్ట్రంలో వివిధరంగాలలో జరిగిన అభివృద్ధిని గురించి ప్రస్తావించారు. ముందుఇంకా భారీఎత్తున యీఅభివృద్ధిని సాధించాలన్నారు. ఇందుకు ప్రజలందరూ ఉత్సాహంతో ముందుకువచ్చి ప్రభుత్వానికి సహకరించాలి-

అదనపు డెవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ సి- నరసింహం మాట్లాడుతూ ప్రభుత్వం యింతవరకూ ద్వితీయ ప్రణాళికను కడు సామర్థ్యంతో నిర్వహించిందన్నారు. ఇప్పుడు మూడవ పంచవర్షప్రణాళికారంభంలో ఉన్నాం. ఈ ప్రణాళికా కాలంలో పదమూడు లక్షల మందికి నిరుద్యోగసమస్య పరిష్కార మవుతుందన్నారు. ఈ ఉత్సవాల సందర్భంలో పశుసంవర్ధకశాఖ సిబ్బంది జరిపిన అలంకరించబడిన వాహనాల ఊరేగింపును మెచ్చుకొని మొదటి బహుమతిని వారికిచ్చారు.

సిర్పూర్ తాలూకాలోని నాన్‌బ్లాక్ ఏర్యా పరిస్థితులు

మంచిర్యాల, జులై 19

ఈప్రాంతంలో దాదాపు (140) గ్రామములు గలవు. ఇది మహాఅరణ్యప్రాంతము. ప్రజలలో 90 శాతము అవిద్యావంతులు. నిరుపేదలు. దాదాపు నాన్ బ్లాక్ ఏర్యాలో 75 శాతం వ్యవసాయదారులే గలరు. గత సంవత్సరం పెద్దవాగు పొంగుట వల్ల దాదాపు సగం ప్రాంతం నష్టమునకు గురియయ్యెను. ఈప్రాంతంలోని ప్రజలు అన్నివిధాలా వెనుకబడియున్నారు.

ఈప్రాంతంలో క్రొత్తగా చెర్లుగాని కుంటలుగాని లేక ప్రాజెక్టులుగాని నిర్మాణమగుటలేదు- పురాతనములై శిథిలములగుచున్న నీటి వనరులపయి అధికారుల దృష్టి పడదు. కేవలము గ్రామ పంచాయతీలుమాత్రం స్థాపింపబడినవి. కాని ఎన్నికైన పంచులకు, సర్పంచ్‌లకు యిదివరకు సహితము ట్రేనింగ్ యివ్వబడలేదు

ఈనాన్‌బ్లాక్ ఏర్యాను అతిత్వరలో బ్లాక్ ఏర్యాగా మార్పు చేయుట వల్ల అభివృద్ధిసాధ్యం కాగలదు.

—

రావి, బియాస్ నదుల ఉధృతం

అమృతసర్, జులై 19

హిమాలయపు ఎగువ భాగాలలో కురిసిన భారీ వర్షాలవల్ల రావి, బియాస్ నదులు పొంగు వారి ప్రవహిస్తున్నవి. రావి నది నీటిమట్టం పెరగడంవల్ల కొన్ని చేలలో పంటలు తుడిచి పెట్టుకొని పోయినవి.

—

అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షత

సిరియా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఛైర్మన్ నియామకం

కైరో, జులై 19

సిరియా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఛైర్మన్ నూరెద్దీన్ కహాలాను ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షునిగా ప్రెసిడెంట్ నాసర్ నామినేట్ చేశారు.

22-7-60 (శుక్ర) సా॥ 3-30 నుండి గొప్ప విడుదల

నియోలైట్ ఫిలిమ్స్

పోలీస్ డిటెక్టివ్

తా: శ్యామ, సురేష్, రేవిడ్, పాల్, భగవాన్, పెద్రో (కోతి)

దర్శకత్వం: నానాభాయిభట్ట. — సంగీతం: చిత్ర

గ్రామ వార్తలు

శ్రీ ఎం. సత్యనారాయణగారికి వీడ్కోలు

పరకాల, జులై 19

స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల సహాయోపాధ్యాయులు శ్రీ ఎం. సత్యనారాయణగారు ఇచటి నుండి బదిలీఅయి వెడుతున్న సందర్భమున ప్రధానోపాధ్యాయులు శ్రీ మహ్మద్ మస్తాన్‌గారి అధ్యక్షతన వారి గౌరవార్థం 14 వ తేదీన వీడ్కోలుసభ జరిగినది. శ్రీ టి. నరసింహారెడ్డిగారు తమ గానామృతముతో సభ్యుల నానంద పరచిరి. అల్పాహార, తేనీటి విందుల అనంతరం జరిగిన సభలో శ్రీయుతులు దమ్మాల పాటి వెంకటేశ్వరరావు, వెలపాటి రామిరెడ్డి, ఎన్. సుదర్శన్, పి. పురుషోత్తం, ఎ. తుక్కారావు, ఎం. వెంకట నారాయణ, కె. జగ్గయ్య, ఎస్. వెంకట రామనర్సయ్య, గంగా సీతారామశర్మ, జి. శ్రీనివాసులుగారలు సత్యనారాయణగారి గుణగణములను గురించి ప్రస్తావించిరి.

జోగిపేటలో పోస్టు హడ్డాలు జరుగలేదు

జోగిపేట, జులై 19

కేంద్ర ప్రభుత్వాధీన పోస్టు, టెలిగ్రాఫ్ ఆఫీస్ యొక్క స్థానిక ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు. వచ్చిన ట్రంక్ కాల్స్‌కు మాట్లాడే సౌకర్యం కలిగించారు. పోస్టు రావడంలేదు. కనుక బట్వాడా కాలేదు. అడ్రస్ సైనుండి లేవు గనుక పోస్టుపోవడం గాని ఇతర పనులు జరుగలేదని కొందరు తెలిపారు. అడ్డర్లు రాగానే మామూలుగా పూర్వంవలెనే పనులు నెరవేరుతున్నాయి. (స్వ వి)

హైద్రాబాద్ యునైటెడ్ ఇన్స్యూరెన్స్ కంపెని లిమిటెడ్.

వాటాదార్లకు నోటీసు

హైద్రాబాద్ యునైటెడ్ ఇన్స్యూరెన్స్ కంపెని లిమిటెడ్ యొక్క వాటాదార్ల 12 వ వార్షిక సమావేశమును, హైద్రాబాదు, గన్‌ఫౌండ్రిలోని బర్మన్ బిల్డింగ్‌లోగల కంపెనీ రిజిష్టర్డు కార్యాలయములో 19-8-1960 శుక్రవారం సా॥ 3-30 గం॥ జరిపి దిగువ వ్యవహారము చర్చించబడును.

సాధారణ వ్యవహారములు

(1) 1959 డిసెంబరు 31 తో అంతమైన సంవత్సరమునకు డైరెక్టర్ల రిపోర్టు మరియు ఆడిట్ చేయబడిన అకౌంట్ల అంగీకరించి పరిశీలించుట:

2 (ఎ) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 135 ఆర్టికల్ ప్రకారం 28-9-1959 మరియు 24-6-1960 తేదీలలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల పైన సహాయ డైరెక్టర్లుగాను మరియు వార్షిక సాధారణ సమావేశము జరిగే తేదీవరకు అనగా 19-8-1960 వరకు ఆఫీసు నిర్వహించుటకు డైరెక్టర్లుగా వున్నట్టి ఖాన్ బహద్దూర్ సి. వి. తారాపూర్‌వాలా మరియు శ్రీ ఎస్. రామాచార్ స్థానే డైరెక్టర్ల నియమించుట. తిరిగి వారి నియామకము విషయములో కంపెనీల చట్టపు 257 సెక్షను ప్రకారము కంపెనీచే నోటీసు అంగీకరించబడి అట్టిదానిని దిగువ నుదాహరించనైనది.

(బి) మామూలు ప్రకారము రిటైరగుచున్న వారిస్థానే డైరెక్టర్ల ఎన్నికఅయితే అర్హులు గనుక తిరిగి ఎన్నికకు వారు రావచ్చును.

(3) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క నెం. 146 క్లాజు మరియు 1956 కంపెనీల చట్టము యొక్క 256 సెక్షన్ ప్రకారము 79 సం॥ వయస్సు పూర్తయి రిటైరగుచున్న శ్రీ నాదర్షా బి. చెనాయిగారిస్థానే డైరెక్టరును నియమించుట. తిరిగి వీరినే ఎన్నికకు అహ్వానించి, పరిశీలించి, అర్హులని తోచేయెడల దిగువ తీర్మానము ప్యాస్ చేయబడును. 1956 కంపెనీల చట్టపు 281 సెక్షనుప్రకారము కంపెనీచే కోరబడిన ప్రత్యేక నోటీసు తీసుకోబడి దిగువ యివ్వనైనది,

సాధారణ తీర్మానము

"శ్రీ నాదిర్షా బి. చెనాయ్ 79 సం॥ వయస్సునిండి కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 146 క్లాజు మరియు 1956 కంపెనీల చట్టపు 256 సెక్షను ప్రకారము రిటైరగుచు మరియు కంపెనీ డైరెక్టరుగా తిరిగి ఎన్నికైనారు మరియు 1956 కంపెనీల చట్టపు 280 సెక్షను ప్రకారము నిర్ణీతమైన వయస్సు పరిమితి దీరిపట్ల పరిస్థితి లేదు"

(4) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 146 నెంబరు క్లాజు మరియు 1956 కంపెనీల చట్టపు 256 సెక్షను ప్రకారము మామూలుగా రిటైరుకానున్న శ్రీ సి. ఎస్. త్యాబ్జీస్థానే డైరెక్టర్ నియామకము తిరిగి ఎన్నికకు అర్హులు గాన వారినే ఎన్నికకు ఆహ్వానించనైనది,

(5) ఆడిటర్ల నియమించి, వారి ప్రతిఫలము నిర్ణయించుట.

(6) సమావేశముముందు వుంచబడిన ఏ యితర వ్యవహారములైనా చర్చించుట.

ప్రత్యేక వ్యవహారములు

దిగువ వ్యవహారముల పరిశీలించి అవసరమనిపించే యెడల మార్పులతోనో లేక మార్పులులేకుండానో ప్రత్యేక తీర్మానములుగా అంగీకరించుట:

(1) 1956 కంపెనీల నిబంధనలతో సమ్మతిని బట్టి కంపెనీయొక్క మూలధనము O. S. రు. 1,00,00,000/- (ఒక కోటి) నుండి 1,00, 00/- (ఒక లక్షకు) విభజించి ప్రతిది O. S. రు. 100 యొక్క సమానవాటాలను 1,00,000/- (ఒకలక్ష) ప్రతిది రు. 60/- సమానవాటాకు తగ్గించ బడినదని తీర్మానించనైనది.

(2) (ఎ) ప్రస్తుతము లభించిన అసెట్స్ ప్రకారము చెల్లించబడిన మూలధనములో కొంతభాగము చేర్చబడకనష్టమయి పోయినందున ప్రస్తుతము గల 23, 158 సమానవాటాలను ప్రతివాటాకు ఐ. జి. రు. 12.8571 వరకు చెల్లించిన మూలధనమును రద్దుపరచుటచే కొంతభాగము చెల్లించిన ప్రతిసమానవాటాను O. S. రు. 50/ నుండి ఐ. జి. రు. 30/- తగ్గించబడినది. అందువల్ల 1956 కంపెనీలచట్టపు నిబంధనల ననుసరించి చెల్లించబడిన మూలధనము ఐ. జి. రు. 9,92,485.71 నుండి ఐ. జి. 6,94,740/- కి తగ్గించబడినదని తీర్మానించనైనది.

(బి) మరియు, పైన పేర్కొనబడిన వాటాలసంఖ్య 23,158 పైన పిలువబడిన వాటాధనమును O. S. రు. 50/- నుండి ఐ. జి. రు. 30/- తగ్గించబడినదని కూడా తీర్మానించనైనది.

బోర్డు అనుమతిన

హైదరాబాద్ - అం. ప్ర.
29-6-1960

హైదరాబాద్ యునైటెడ్,
ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్
పి. వి. మార్కండన్
మేనేజర్.

నోటు :-

(1) కంపెనీయొక్క వాటామార్పు పుస్తకములు 1-8-1960 నుండి 19-8-1960 రెండురోజులు కలిపి మూసియుంచబడును.

(2) సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. మరియు తన తరపున ప్రొక్సీని వోటుచేయుటకు ప్రాక్సీని నియమించుకోవచ్చును అయితే అట్టి ప్రాక్సీకంపెనీ సభ్యుడయి వుండనవసరములేదు.

(3) 1956 కంపెనీలచట్టము 178 సెక్షను ప్రకారము కోరబడిన వివరణాత్మకపు జాబితాను ముద్రించబడిన నోటీసులతో వాటాదార్లందరకు విడిగా పోస్టుచేయబడినది.

Eidted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda printing Press Hyderabad A. P.

కరీంనగర్‌లో ప్రణాళికా వారోత్సవం

కరీంనగరం, జులై 19

"ప్రణాళికావారం" సందర్భంలో జులై 14 వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసులో "విద్యార్థుల దివసం" జరుపబడినది. దీనికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు అధ్యక్షతవహించారు. వివిధ పథకాలను విజయవంతంగా అమలుజరుపుటకు అత్యవసరమైన ప్రజాసహకారాన్ని పొందుటే ఈవారోత్సవాల ముఖ్యోద్దేశమని ప్రభుత్వోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జె. ఆర్. నర్సయ్య వక్కాణించారు.

ప్రణాళికా పథక నిర్వహణలో విద్యార్థులు కొంతైనా పాటుపడాలని కిండర్ గార్టెన్ హెడ్మాస్టర్ శ్రీ ముత్తయ్యఅన్నారు.

ఈసందర్భంలో ఒక వినోదకార్యక్రమముకూడా ప్రదర్శింపబడినది.

మునుగోడులో ప్రణాళికా సప్తాహం

నల్గొండ, జులై 19

మునుగోడు గ్రామంలో జులై 15వ ప్రణాళికా సప్తాహోత్సవాల సందర్భముగా జరిగిన సమావేశానికి నారాయణపూర్ పంచాయత్ సమితి జిల్లాకు అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డిప్రణాళికకు యువజనులే మార్గదర్శకులు కావాలని ఉద్బోధించారు.

భారత ప్రభుత్వ ప్లాన్ పబ్లిసిటీ ఆర్గనైజర్ శ్రీ ఎం. జె. సుందరరావు వైభవోపేత సమాజ నిర్మాణానికై వేగవంతమైన విప్లవంగా రూపొందుతున్న ఆర్థికప్రణాళిక ప్రాధాన్యాన్ని వివరించారు. గ్రామాలలోని సమాజశక్తులన్నింటిని మానవ శక్తుల్ని వినియోగించుటకు గ్రామ సహాయకుల ప్రాముఖ్యం కూడా ఆయన పేర్కొన్నారు. జిల్లా పబ్లిసిటీ అసిస్టెంట్ శ్రీ సి. వి. నరసింహారెడ్డి కూడా ప్రసంగించారు.

తర్వాత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

చొప్పదండి విద్యార్థి సంఘం

చొప్పదండి, జులై 19

కరీంనగరం జిల్లా చొప్పదండిలో ఈ నెల 8 వ తేదీన తెలంగాణ ఉన్నత పాఠశాలల విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ ఎం. వి. నరసింహారెడ్డి అధ్యక్షతన విద్యార్థిసంఘ ఎన్నికలు జరుపబడినవి

ఈ క్రిందివారు కార్య నిర్వాహకులుగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ ఎస్. భూమయ్య. ఉపాధ్యక్షులు: శ్రీ జి. రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి: శ్రీ ఎస్. లక్ష్మీరాజం, సహాయ కార్యదర్శి: శ్రీ ఆర్. పురుషోత్తమరెడ్డి, సలహాదారుడు: శ్రీ కె. ఎల్లారెడ్డి. సభ్యులు: శ్రీ ఎల్. ఆంజనేయులు, శ్రీ కె. చంద్రమౌళి. శ్రీ ఎస్. రామస్వామి. శ్రీ ఎ. జల్పత్ రెడ్డి శ్రీమతి జి. అంతమ్మ. కుమారి ఎ. మనోహర, శ్రీ జి. కిష్టయ్య, శ్రీ ఎ. రాజిరెడ్డి శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ ఎం. వెంకటయ్య, శ్రీ ఎస్. రాజమల్లయ్య, శ్రీ కె. వి నరోత్తమ రెడ్డి, శ్రీ ఎమ్. కృష్ణమాచారి.

రాకపోకలు

ప్రణాళికా శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జులై 21 వ తేదీ ఉదయము బయలుదేరి వరంగల్ వెళ్ళి, అదేరాత్రి తిరిగి హైద్రాబాద్‌కు చేరుతారు.

అటవీపరిశ్రమలు, ఎక్సయిజుశాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ జులై 20 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి మద్రాసు వెడతారు, అడయారులో ఉన్న చర్మపరిశోధక సంస్థలో జరిగే ఆంధ్రప్రదేశ్ తోళ్లఉన్నతాధికారసంఘసమావేశానికి హాజరై జులై 24వ తేదీ మధ్యాహ్నం హైద్రాబాద్‌కు తిరిగి వస్తారు.

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జులై 28 వ తేదీ మధ్యాహ్నం విమానంలో మదరాసు వెడతారు. అక్కడనుంచి తిరుమలై, అరణియార్ ప్రాజక్టు, పిచ్చటూర్ జిల్లాకు, నాగాలపురం, సత్యవీడు, వరదైపాళయం, తడ పర్యటించి జులై 27 వ తేదీ మధ్యాహ్నం రాజధాని చేరుకుంటారు. మరల జులై 28 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి ఢిల్లీ వెడతారు. కొన్ని వస్తువుల విషయంలో అమ్మకపుపన్ను స్థానే అదనపు ఎక్సయిజుడ్యూటీని ప్రవేశపెట్టే ప్రతిపాదనను పరిశీలించటానికిగాను అక్కడ జరిగే కొన్నిరాష్ట్రాలకు చెందిన మంత్రుల ఉప సంఘం సమావేశానికి హాజరై తిరిగి జులై 31వ తేదీమధ్యాహ్నము హైద్రాబాద్‌కు తిరిగివస్తారు

ఆంధ్రప్రదేశ్ చేనేత సలహా బోర్డు

సభ్యుడుగా శ్రీ కొండా రామయ్య (ఎం.ఎల్.ఏ) నామినేట్ చేయబడినారు.

మహిళా సంక్షేమ ప్రాధాన్యం

(1 వ పేజీ తరువాయి)

శ్రీమతి సత్యవతీరావు పొదుపు ఉద్యమం యొక్క ప్రాముఖ్యాన్ని వివరించారు. 'పొదుపు' అనేపదాన్ని నిర్వచించడం కష్టం దానిని ఆచరణలో పెట్టవలసిఉంది. పొదుపుఅంటే పిసినారితనంకాదు. పొదుపుఅంటే డబ్బు ఊరికే నిలవచేయడంకాదు. కేవలం డబ్బురాచడంవల్ల ప్రయోజనంలేదు. పునర్నిర్మాణ కార్యక్రమంలో డబ్బు పెట్టుబడి పెట్టినప్పుడే లాభం ఉంటుందన్నారు.

అధ్యక్షురాలు శ్రీమతి మానుమా బేగం ప్రణాళికయొక్క రెండు ముఖ్యాంశాలు పెద్దల, బాలలసంక్షేమం అని వివరించారు. ప్రణాళిక జయంపొందాలంటే మహిళలు ఎక్కువగా పాల్గొనాలి గ్రామప్రాంతాలలోని స్త్రీలలో ఇంకాకొంత జంకు కనిపిస్తూఉంది. పిల్లలయెడల శ్రద్ధ, ప్రేమ చాలాఅవసరం. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నంచేస్తున్నది. చిన్నపరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నారు. స్త్రీజనాభ్యుదయశాఖచే స్థాపింపబడిన వృత్తివిద్యా శిక్షణ కేంద్రాలు, తక్కువఆదాయంవచ్చే వర్గాలకు చెందిన విద్యావతుల నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికిఉద్దేశింపబడ్డాయి. శ్రీకాకుళంలోనెలకొల్పిన అట్టిసంస్థను తాము దర్శించామనీ, అదితమకు నచ్చినదనీ శ్రీమతి మానుమాబేగంప్రశంసించారు సర్వీస్ హోమ్సు, స్టేట్ హోమ్సు అనాథ స్త్రీలకోరకూ, పైతికంగా అపాయంలో ఉన్న స్త్రీల కొరకూ ఏర్పడినవి మూడవ ప్రణాళికా కాలంలోనిర్వర్తిత ప్రాథమికవిద్య అమలులోనికివస్తుందన్నారు. శ్రీమతి యాజ్‌దాని అభిప్రాయాలకు జవాబు చెపుతూ అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వము అన్నివిధాలా ప్రయత్నం చేస్తున్నదని, ఇదమిత్థంగా ఏవైనా దృష్టాంతరాలు చూపితే తగిన చర్య తీసుకుంటారని హామీయిచ్చారు. విద్యా విషయంలో కూడా ఉచితమయిన సలహాలు ఇస్తే పరిశీలిస్తామన్నారు ప్రణాళికాయొక్క లక్ష్యాలు మహత్తరమయినవనీ ప్రతివ్యక్తి నిర్మాణ కార్యక్రమం నిర్విరామముగా నిదానముగా జరిపించాలనీ ఉద్బోధించారు. ఆటలపోటీలలో గెలుపొందిన వివిధ విద్యాసంస్థల బాలలకు శ్రీమతి మానుమా బేగం బహుమతులు పంచిపెట్టారు. సహాయక డైరెక్టరు కుమారి అతియాసుల్తానా వందనసమర్పణతో సభ ముగిసింది.

సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఆంధ్రి బాలానందం సంఘం బాలలు నృత్య, సంగీత హాస్యప్రదర్శనలు యిచ్చారు. శ్రీమతి ఎస్. భానుమతి శాస్త్రీయ సంగీతం ఆంధ్ర యువతీమండలి వారు ఏర్పాటుచేశారు. స్త్రీజనాభ్యుదయ శాఖ తాలూకు అనంతపురం సర్వీస్ హోం విద్యార్థినులు బుర్రకథచెప్పారు హైదరాబాద్ లోని సర్విస్ హోమ్ విద్యార్థినులు "సోదె" అనే వినోద కార్యక్రమాన్ని, "సౌందర్యసీమ"అనే నాటక ప్రదర్శనాన్ని నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంటు కుమారి సి. చంద్రిమణి వందనసమర్పణతో కార్యక్రమము సమాప్తమయింది.

(ప్ర.వి.)

సాయంత్రము పాఠశాలావరణలో శ్రీ ఎమ్. వి. నర్సింహారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. మాజీ ఉపాధ్యక్షులు: శ్రీ వి. నారాయణ సమావేశమును ప్రారంభిస్తూ నేడు ప్రభుత్వము వారు ప్రవేశపెట్టిన "సమితి" విద్యార్థి స్వేచ్ఛకు భంగకరంగాను విద్యార్థి భావివికాసమునకు, నవ భారత నిర్మాణమునకును గొడ్డలి పెట్టుగాను ఉన్నదని అందుకొరకై విద్యార్థులు ఐక్యతతో చిరకాలము నుండి వస్తూన్న విద్యార్థి సంఘాలనే నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మాజీ కార్యదర్శి శ్రీ జి. కొమురెల్లా రెడ్డి విద్యార్థి సంఘాల ప్రాముఖ్యతను గూర్చి మాట్లాడారు.

వరంగల్ సాయం కళాశాలలో ప్రవేశం

వరంగల్, జూలై, 19

వరంగల్ సాయం కళాశాలలోపి. యు. సి. బి. ఏ: మొదటి సంవత్సరం తరగతికి ప్రవేశ దరఖాస్తులను తీసుకొనే గడువు జులై 18 నుండి 23 వరకు పొడిగించ బడిన నికళాశాల అధికారులు తెలుపుచున్నారు.

గుంటూరులో డ్రయినేజి సౌకర్యాలు

అమలునుగూర్చి మున్సిపల్ కమిషనర్ వివరణ

(స్వ.వి)

గుంటూరు, జులై 19

గుంటూరు నగరానికి రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలోనే డ్రయినేజి పథకాన్ని ప్రారంభించటానికి ప్రభుత్వం ఉత్తరువులు పంపిందనీ, ఈ పథకం అమలు జరిగినకొలదీ పారిశుద్ధ్యం, ఆరోగ్యం, నగరంలో ఇంకా బాగుపడటానికి అవకాశాలు ఉంటవనీ ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలను మినహాయిస్తే ఇక్కడి డ్రయినేజ్ పథకమే చాలా పెద్దదనీ, పట్టణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మునిసిపల్ కమిషనరు, స్పెషల్ ఆఫీసరు అయిన శ్రీ జె. రామారావు అన్నారు.

ఈ స్కీమునకు మొత్తం రెండు దశలకు అయ్యేఖర్చు రు 108 లక్షలు. మొదటి దశకు 59.24 లక్షలు, రెండవదశకు 49.09 లక్షలు ఖర్చు అవుతుందని అచనా. ఈ మొత్తం పథకానికి సంబంధించిన పని పూర్తి కావటానికి 5 సంవత్సరాలు పడుతుంది. మొదటి దశ ఆరంభించటానికి కావలసిన చర్యలు వెంటనే తీసికొన గలందులకై 3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడానికి మునిసిపాలిటీకి అధికారమివ్వడమయినది. గుంటూరు మునిసిపల్ కౌన్సిలువారు 4-1-60 న 59-60 లో డ్రయినేజి స్కీము అమలునకు రు. 8 లక్షలు మంజూరు చేయటానికి తీర్మానించారన్న సంగతి పాఠకులకు విదితమే.

ప్రస్తుతమున్న సమగ్ర మంచినీటి పథకానికి 1960 మార్చి ఆఖరు నాటికి రు. 98 00 లక్షలు ఖర్చు అయిందనీ, ఈ పథకం ఫలితంగా ఈ నాడు ఈనాడు రోజుకు 30 లక్షల గ్యాలనుల నీరు వాడబడుతున్నదనీ, 1500 ఇళ్ళకు కొళాయిలు ఇవ్వబడినవనీ తెలియజేయ బడినది.

మంగళగిరి రోడు మీద గల బొగాకు కంపెనీలకు మంచినీటి సరఫరా చేయబడిందనీ దానికింద అయిన మొత్తం రు. 65000/-లను ఆకంపెనీలే మునిసిపాలిటీకి అందజేసినవనీ, ఏటుకూరు, రామనామక్షేత్రం, సాంబశివపేట మొదలగు ప్రాంతాలకు గూడా మంచినీరు అందజేయటానికి రు. 13 లక్షలు అంచనా వేయబడిందనీ శ్రీ జె. రామారావు పత్రికా విలేఖరులకు తెలియ జేశారు.

ప్రణాళికామంత్రి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

మీకు అదనముగా కావాలంటే కొంత అనుభవము గడించిన తరువాత ఇంకా ఇవ్వవలసిన అధికారాలు ఇవ్వాలని కూడ ఉన్నది.

దేశంలో పార్లమెంటుసభ్యులకు శాసనసభ్యులకు అందరికీ ఉంటున్నప్పుడు మీకుకూడ కొంత ఆసరోరియం ఇవ్వడం మంచిదనే ఉద్దేశంతో యీ నిర్ణయంకూడజరిగింది. దీనికిసంబంధించిన ఉత్తర్వులుకూడ త్వరలోవస్తాయి మీపైన ప్రధానమైన బాధ్యతఉన్నదని విజ్ఞప్తిచేస్తున్నాను" అనిప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటించారు.

అధికారులు ప్రజాసహకారాన్ని సాధించాల్సిన అవశ్యకతనుగూర్చి వక్కాణిస్తూ శ్రీ రంగారెడ్డి మూడవ పంచవర్షప్రణాళికలోకనీసం 350కోట్ల రూపాయల ప్రణాళిక రూపొందించుకుంటూ ఉన్నామనీ జిల్లాపరిషత్తుల ద్వారా, పంచాయతీసమితులద్వారా ఇప్పుడు మీకుఅప్పగించినకార్యక్రమాలకుమొత్తంరాష్ట్రంలోమూడవప్రణాళికాంతమునకు కనీసం 100 కోట్ల రూపాయలు ఖర్చుచేసే కార్యక్రమం ఉన్నదనీ గ్రామాలలోజిల్లాలలోజరిపే పనులకు కావలసినఖర్చు ఇందులో ఇమిడిఉన్నదనీ అందువల్ల దానికి తగ్గట్టుగా మనప్రజలలో ఉత్సాహాన్ని పెంపొందింపజేయాలనీ అందరినహకారాన్ని సంపాదించడానికి మనంపూనుకోవాలి. వారిసుంచి కంట్రిబ్యూషన్ ఎల్లాతీసుకోవాలనేది కూడ మీరు ఆలోచించవలసిఉందనీ అన్నారు. మూడవప్రణాళిక సీలింగు 350 కోట్లు అవుతుందో లేక పదికోట్లు ఎక్కువ అవుతుందో, తక్కువఅవుతుందో వచ్చే మాసాంతానికి ఒకనిర్ణయంజరుగవచ్చునని యీసందర్భంగా ఆయనచెప్పారు పంచాయతీ సమితి, జిల్లాపరిషత్తు, పంచాయతీ అన్నికూడ వేరు వేరుగా ఏయే పనరులుఉన్నాయోనిర్ణయించుకొని, ఇంకా మీకృషివల్ల ఎంత ఆదాయం వస్తుందో తేల్చుకొని ప్రభుత్వం ఇచ్చేధనాన్ని మీరు సంపాదించిన ధనాన్ని కలుపుకొని మనం రాష్ట్రం మొత్తానికి ఏ విధంగా ప్రణాళిక తయారు చేసుకుంటున్నామో అదే మాదిరిగా పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లాపరిషత్తుకూడ 5 సంవత్సరముల ప్రణాళికలు వేసుకొని యీ అయిదేండ్లలో యీ పనులు చేయదలచుకున్నామని స్పష్టంగా చెప్పినప్పుడు ప్రణాళికయొక్క ప్రాధాన్యములందరికీ స్పష్టంగా అర్థం అవుతుంది. దీనికి మీరు సంసిద్ధులు కావలసి వుంటుంది. అని మంత్రి ఉద్బోధించారు.

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికి తెలియజేయునదేమనగా యీ కంపెనీవారు గవర్నమెంటు ఆర్డర్లు పొందుటకుగాను 6-8-1959 న శ్రీ హెచ్. ఎస్, వాసన్‌తో అగ్రిమెంటు కుదుర్చుకొనియున్నారు. అతని వల్ల పొరపాటు అయినందున కంపెనీవారు 19-7-1960 నుండి అతని పేర వున్నట్టి అగ్రిమెంటును రద్దుపరుచుకొనైనది.

కావున పై వారితో ఏ విధమైన వ్యవహారములు చేయకూడదని ప్రజలకు తెల్పనైనది. యెవరైన యేవిధమైన వ్యవహారముజరిపినా కంపెనీ యేవిధమైన బాధ్యతయు వహించదు.

శ్రీ కుసుమహార్ నాథ్ ఇంజనీరింగ్ కంపెని,
సికింద్రాబాద్. 19-7-60.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

జిల్లాపరిషత్, మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధికార ప్రాంతములో దిగువ నుదాహరించిన పదవులలో నియామకమునకు 22-7-1960 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. యోగ్యతలు గలిగియున్న అభ్యర్థులు జిల్లాపరిషత్ కార్యాలయము (కలెక్టర్ ఆఫీసు) లో డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీముందు 25-7-1960 ఉ॥ 10-0 గం॥ జరుగు ఇంటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చులో హాజరుకావలెను. దరఖాస్తులు తెల్లకాగితముమీద దిగువ పేర్కొనబడిన క్రమముప్రకారము పూర్తి వివరములు కలిగియుండవలెను. దరఖాస్తులు దరఖాస్తుదారుని చేవ్రాతతోవుండవలెను.

(1) దరఖాస్తుదారుని పూర్తి పేరు.
(2) తండ్రి పేరు.
(3) ప్రస్తుత నివాసపు అడ్రసు.
(4) శాశ్వతమైన అడ్రసు.
(5) పుట్టిన తేది & ప్రదేశము.
(6) విద్యాయోగ్యతలు.
(7) అభ్యర్థి గత ఐదు సంవత్సరములలో 1 సంవత్సరమునకంటె ఎక్కువకాలము నివసించినట్టి అడ్రసు.
(8) నిర్వహించియుండేయెడల పూర్వపుఉద్యోగము యొక్క వివరములు.

మరియు

(9) అభ్యర్థి దరఖాస్తు పంపుచున్నట్టి పదవిపేరు.

దరఖాస్తులు దిగువపేర్కొనబడినవారికి అడ్రసుచేస్తూ కవరుపైన "ఎన్నికకొఱకు దరఖాస్తులు....." రూఢిపరచుటెస్టిమోనియల్స్ కాపీలు మాత్రమే దరఖాస్తువెంట జతపరచవలెను. ప్రతిపదవికి ఎదురుగా, విద్యాయోగ్యతలు, వయస్సుపరిమితి, నిబంధనలు, షరతుల గురించిన వివరములు చూపబడియున్నవి.

ప్రతిదరఖాస్తుదారు, రు. 5/- రుసుమును మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏ గవర్నమెంటు ట్రెజరీ లేక ఏ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ బ్రాంచిలోనైనా "జిల్లాపరిషత్‌ఫండ్" మహబూబ్‌నగర్ పేర జమకట్టవలెను. ఆ విధముగా చెల్లించిన చలాన్ రసీదును దరఖాస్తువెంట జతపరుచవలెను. రుసుముపైకమును మణియార్డరు, పోస్టు స్టాంపులు, లేక ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు మరియు ఇతరవిధములుగా చెల్లించేయెడల అంగీకరించబడవు. నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ తరగతుల అభ్యర్థులు రుసుము చెల్లించనవసరములేదు. నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ తరగతుల అభ్యర్థులు. అట్టితరగతులకు సంబంధించిన సర్టిఫికెట్‌ను తాలూకా సహనీల్ దారునుండి తీసుకొని, దరఖాస్తువెంట జతపరచవలెను.

పైనకోరబడినప్రకారము పూర్తిచేయనట్టి దరఖాస్తులు పరిశీలించబడవు.

ప్రొఫార మ్

క్రమ సంఖ్య 1	పని పేరు 2	వేతనపు స్కేలు 3	ఖాళీల అంచనా సంఖ్య 4	వయస్సు పరిమితి 5	కనీస విద్యాయోగ్యతలు 6
1	గ్రాడ్యుయేట్ టీనర్లు (పురుషులు)	90-4-110-5-175-7½-200	80	30 సం॥ లోపు	గణితము, ఫిజిక్స్, కెమిస్ట్రీ మెయినులతో బి.ఎ. లేక బి.ఎస్‌సి. మరియు బి. ఎడ్. బి. ఎడ్. అభ్యర్థులు లభించనియెడల గణితము, సైన్సులతోగల గ్రాడ్యుయేట్లను తీసుకోబడును.
2.	,, (మహిళలు)	,,	5	,,	,,
3.	గ్రాడ్యుయేట్లుకాని టీచర్లు (పురుషులు)	45-2-55-3-100-4-120	80	18 సం॥ పైన 30 సం॥ లోపు	తప్పిన గ్రాడ్యుయేట్లు పి.యు.సి., ఇంటర్ మీడియేట్స్‌కు ప్రాధాన్యత. H. S. C. ప్యాసైనవారు కూడా దరఖాస్తు పంపవచ్చును.
4.	,, (మహిళలు)	,,	10	,,	,,
5.	ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్స్	,,	5	,,	H. S. C. ప్యాసై ఫిజికల్ ట్రైనింగ్ కోర్సు సర్టిఫికెట్ పొందవలెను.
6.	మాన్యుయల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్	,,	10	,,	H. S. C. ప్యాసై వడ్రంగము నేత యొక్క మాన్యుయల్ ట్రయినింగ్ కోర్సు సర్టిఫికెట్ పొందవలెను.
7.	టైలరింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ (పూర్తిటైమ్)	,,	1	,,	H. S. C. ప్యాసై, టెయిలరింగ్ కోర్సులో సర్టిఫికెట్ పొందవలెను.
8.	,, (పార్టు టైమ్)	రు. 60/-వేతనంనిర్ణయించబడినది.	10	,,	టెయిలరింగ్‌లో 5 సం॥ ల కనీసమైన అనుభవము కలిగి యుండవలెను.
9.	లోవర్ డివిజన్ క్లర్కు	50-3-92-4-120	10	,,	H. S. C. ప్యాసై వుండాలి.
10	టైపిస్టు	,,	5	,,	H. S. C. ప్యాసై టైపురైటింగ్‌లోయర్ లేక హైయ్యర్ ప్యాసై వుండాలి. హైయ్యర్ గ్రేడు వారు దొరకనియెడల లోవర్ గ్రేడు వారిని తీసుకోబడును.
11.	డ్రస్ మేకింగ్ ఇన్‌స్ట్రక్ట్రెస్ (పూర్తిటైమ్)	50-2-60-3-84	6	,,	ప్రభుత్వముచే అంగీకరించబడిన ఏట్రయినింగ్ సంస్థనుండి పైన సర్టిఫికెట్ పొందవలెను.
12.	,, (పార్టు టైమ్)	రు. 30/- వేతనం నిర్ణయించనైనది.	10	,,	డ్రస్ మేకింగ్‌లో కనీసము 5 సం॥ అనుభవము పొందవలెను.
13.	,, వడ్రంగిమేస్త్రీలు	50-3-92-4-120	5	,,	7 వ తరగతి ప్యాసై ప్రభుత్వముచే గుర్తించబడిన ట్రయినింగ్ సంస్థలో సర్టిఫికెట్ పొందవలెను.
14.	కంసాలి మేస్త్రీలు	,,	5	,,	,,
15.	మెటర్నిట